## ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి: జిల్లా కలెక్టరు

**నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజాసమ్యల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ద చూపాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్ట రేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి అందిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెసి విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదుదారుల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలన్నారు. జిల్లాలో దాదాపు 30వేల అర్జీలు పరిష్కరించామని సంబంధిత ఫిర్యాదు దారులనుంచి అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సమస్యను సరైనరీతిలో పరిష్కరించకుండ ఫిర్యాదులను ఎట్టిపరిస్థితుల్లోను ముగించవద్దన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టరు ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలకు సంబంధించి గడివేముల మండల గడిగెరేవుల గ్రామానికి చెందిన శ్రీనివాసులు తన పొలంలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ తీగలు ఉన్నందున జీవనోపాధికి ఇబ్బంది అయినందున తొలగించాలని దరఖాస్తు చేసుకున్నారు. మండలకేంద్రమైన చాగలమర్రికి చెందిన ముల్లా అబ్దుల్లా సర్వేనెంబర్లలో కొంత పొలం ఉందని రీసర్వేలో ఎల్‌పిఎంగా మార్చారని, సదరు పొలాన్ని సబ్‌డివిజన్ చేయాలని కలెక్టరుకు విన్నవించారు. గోస్పాడు మండలం చాపిరేవుల గ్రామంలో శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయిస్తామని ఇవ్వకపోవడంతో కారణాలు ఏమిటని కలెక్టర్ గోస్పాడు తహశీల్దారును ప్రశ్నించారు. శిరువెళ్ల మండలం



మహదేవపురం గ్రామానికి చెందిన చెంచుకాలనీవాసులకు కులధృవీకరణపత్రాలు జారీచేయడంతో ఉన్న ఇబ్బందులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 303 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటిని సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పంపుతూ కలెక్టరు ఆదేశాలు జారీచేశారు

## పిజిఆర్ఎస్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలి

**: పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి..**
**: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు, మార్చి 24, ప్రభాతవార్త :**

పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 55, కర్నూలు ఆర్డీఓ వద్ద 20, పత్తికొండ ఆర్డీఓ వద్ద 9, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 4 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులలో పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వేకి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి ఆడపడుచుకు...చీర..సారెతో..!



- కన్నడ భక్తులతో పోటెత్తిన నల్లమల గిరులు
- ఉగాది పర్వదినానికి శ్రీశైలం చేరుకునేందుకు అధిక సంఖ్యలో కన్నడికులు
- ఏళ్ళతరబడి కొనసాగుతున్న సంప్రదాయం
- అమ్మవారు కర్నాటకకు చెందినదిగా నమ్మకం
- అన్నదానం చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు
- శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరలివెళ్తున్న భక్త జనం

**తమ ఇంటి ఆడపడుచు బ్రహ్మారాంభిక దేవికి పుట్టింటి సారెను(పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు) సమర్పించి మొక్కులు చెల్లించేందుకు భక్తి ప్రపత్తులతో లక్షలాదిగా కన్నడికులు పాదయాత్రగా శ్రీశైలానికి తరలి వెళ్తున్నారు. జగదాంభ.. బ్రహ్మారి శరణు..శరణు అంటూ ఎలుగెత్తి చెస్తున్న ప్రార్థనాలతో నల్లమల అటవీ ప్రాంతం ప్రతి ధ్వనిస్తుంది.**





**ఆత్మకూరు, మార్చి23, ప్రభాతవార్త :**

మండుటెండలో సహితం లెక్కచేయకుండా వందల కిలోమీటరుల దూరం నుంచి ఉగాది పర్వదినానికి శ్రీశైలం చేరుకునేందుకు అధిక సంఖ్యలో తరలి వెళ్తున్న కన్నడిక భక్త జనం ఈ ఆచారం కొన్ని శతాబ్దాల నుంచి కొనసాగుతుంది. మహాశివరాత్రి సందర్భంగా వచ్చే లక్షలాది భక్తుల రోదతో అమ్మవారికి తలపోటు వస్తుందని ఆ తలపోటను తగ్గించాలనే ఉద్దేశ్యంతో నుదుటన అలకరించేందుకు కన్నడ భక్తులు మిరాయాల చుర్ణాన్ని (మిరియాల పట్టు) ఎంతో ప్రేమతో తీసుకెళ్తున్నారు. తమ ఇంటి ఆడపడుచు ఇళ్లవేల్పాగా కొలుచుకునే బ్రహ్మారాంభిక దేవికి చీర సారే సమర్పించి మొక్కులు చెల్లించాలనే సంకల్పంతో ఎంతో భక్తి ప్రపత్తులతో వేలాది కన్నడికులు శ్రీశైలానికి తరలి వెళ్తున్నారు. భక్తి పరవశంతో నల్లమల గిరులు బ్రహ్మారాంభిక మల్లికార్జునస్వామి ప్రతిధ్వనిస్తుంది. ఈనెల 30వతేదిన ఉగాది బ్రహ్మోత్స వాలలో పాల్గోనేందుకు కన్నడికులు లక్షలాది తరలి వెళ్తున్నారు. దేశంలోనే శక్తి పీఠంగా ప్రసిద్ది చెందిన శ్రీశైలెసునికి దర్మపత్ని భ్రమరాంభిక తల్లిని దర్శించేందుకు పాదయాత్రగా తరలి వెళ్తున్నారు. ఉగాది పర్వదినానికి శ్రీశైలానికి చేరుకునేందుకు పరితపిస్తున్నారు. బ్రహ్మోత్స వాలకు పుటింటి సారెను సమర్పించి మొక్కులను తీర్చుకుంటారు. ఉగాది బ్రహ్మోత్సవాల కంటే ముందు జరిగే మహాశివరాత్రి ఉత్స వాలకు క్షేత్రానికి లక్షలాది మంది భక్తజనం వస్తారు. ఈ రద్దితో అమ్మవారికి తలపోటు వస్తుందెమో నన్న బావంతో తమ ఆడపడుచుకు ఆ కష్టానికి తొలగించేందుకు ఆపర విశ్వాసంతో మిరియాల పట్టును తెస్తారు. కన్నడికుల పాదయాత్ర శ్రీశైల క్షేత్ర ఆవిర్భావం నుంచి కొనసాగు తుందని పురణాలు చెబుతు న్నాయి. వేసవికాలంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న లక్షల మంది కన్నడికుల భక్తాదులు నల్లమల అడవి మార్గం లో పాదయాత్రగా క్షే త్రానికి తరలి వెళ్తున్నారు.

• వివరాలు 2లో



## కోడుమూరు హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్ ..

**కర్నూలు, మార్చి 24, ప్రభాతవార్త :**

కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి జి.రాముడు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 11వ తేదీన హాస్టల్ లో ఉంటున్న పదవ తరగతి విద్యార్థి మహేష్ 7వ తరగతి విద్యార్థి పి. రాజు, 8వ తరగతి విద్యార్థి జె.ఇసాక్ లపై భౌతికంగా దాడికి పాల్పడినట్లు 24 వ తేదీన వాట్సప్ లో వీడియో వైరల్ అయింది.. ఈ ఘటన 11 వ తేదీ జరిగినప్పటికీ పై అధికారుల దృష్టికి తీసుకురాకపోవడంతో పాటు వసతి గృహ నిర్వహణ లో సరైన పర్యవేక్షణ చేయకుండా విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించిన కారణంగా వసతి గృహ సంక్షేమ అధికారి జి.రాముడు ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు..

# హాస్టల్ విద్యార్థులపై.. పాశవిక దాడి..!

- హాల్ చల్ చేసిన సంఘటనతో సోషల్ మిడియాల్లో దుమారం
- ముక్తకంఠంతో ఖండించిన రాజకీయ పార్టీలు, విద్యార్థి, ప్రజాసంఘాలు
- ప్రైవేట్ విద్యార్థికి అనుమతి ఎలా ఇచ్చారు ..?
- జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణలేకనే ఇలాంటి అఘాయిత్యాలు
- హాస్టల్ వార్డెన్‌తో పాటు వర్కర్లపై చర్యలు తీసుకోవాలి
- దాడికి పాల్పడిన ప్రైవేట్ విద్యార్థిపై కేసు నమోదు - సి.ఐ తబ్రేజ్



**కోడుమూరు, మార్చి 24, ప్రభాతవార్త :**

కోడుమూరు ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్‌ల్లో 7వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులపై జరిగిన పాశవిక దాడి హాల్ చల్ చేసింది. వారం రోజుల కిందట జరిగిన ఈ సంఘటన సోమవారం సోషల్ మాధ్యమాలల్లో దుమారం రేపింది. ఈ సమాచారం అంతటా దావనంలా వ్యాపించడంతో ఎవ్వరికీ వారు విద్యార్థులపై దాడికి పాల్పడిన షాడిస్టుపై తక్షణమే పోలీసులు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ముక్తకంఠంతో రాజకీయ పార్టీలు,విద్యార్థి, ప్రజాసంఘాల ప్రతినిధులు అంతా తీవ్రంగా ఖిండించాయి. అంతేగాక ఈ సంఘటన జరిగిన వెంటనే సమాచారం ఎందుకు బయటకు రాలేదన్న కోణంపై కూడా పోలీసుల ధర్యాప్తును నిష్పక్షపాతంగా విచారణ చేసి అందుకు బాద్యులైన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. వివరాలోకి వెలితే..

• వివరాలు 2లో

## తెలుగుదేశం పార్టీ అవిర్భావ.. దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, మార్చి 24, ప్రభాతవార్తః**



విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 1982 మార్చి 29న స్థాపించారని వారు స్థాపించిన పార్టీ 42 సంవత్సరాలు పూర్తిచేసుకొని 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా మార్చి 29న పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ జిల్లా పార్టీని అదేశించారని జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ శ్రీనందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఏ ప్రాంతీయ పార్టీకి లేనటువంటి చరిత్ర ఉందని అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అనునిత్యం ప్రజల కోసం పాటుపడింది ఒక్క తెలుగుదేశం పార్టీయే అని పేర్కొన్నారు. జిల్లాలోని తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, శాసన సభ్యులు, ఇంచార్జీలు, పార్లమెంటు సభ్యులు, మీ పరిధిలోని గ్రామస్థాయి నుండి పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు.

## అప్పుల బాద తాలల్లేక.. రైతు ఆత్మహత్య

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త ః**

గూడూరు మండలం జులకల్ గ్రామానికి చెందిన దేవరాజు (40) అనే రైతు సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరాజుకు ఎంతో కాలం నుంచి వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. తనకున్న రెండెకరాల పొలంలో ప్రతి ఏటా పంటలను సాగు చేసుకుంటూ వస్తున్నాడు. అయితే గత నాల్గేళ్ల కాలం నుంచి సాగు చేసిన పంటల ద్వారా ఆశించిన మేరకు దిగుబడులు రాలేదు. దీంతో పొలం సాగు కోసం ఏటా తెస్తున్న అప్పుల భారం పెరిగింది. నేడు అప్పుల వారంతా తమకు చెల్లించాల్సిన పది లక్షల రూపాయలను తక్షణమే కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ బాదలను భరించలేక తీవ్ర మనస్తాపం చెంది సోమవారం ఉదయం సాగు చేసిన పంటకు పురుగు మందు స్ప్రేచేయాల్సిన మందును దేవరాజు తాగి అపస్మారక సిత్థికి చేరాడు. దీనిని గమనించిన తొటి రైతులంతా అక్కడికి చేరుకొని దేవరాజుకి మెరుగైన వైద్యం చేయించేందుకు స్థానిక వైద్య కేంద్రానికి తరలించిన ఫలితం లేక పోయింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే గూడూరు పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుటుంబానికి పెద్ద దిక్కుగాఉన్న దేవరాజు అప్పుల బాదలు తాలల్లేక మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మృతినికి భార్య కవితతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.



- నిబంధనలు బేఖాతరు
- ఊరూరా బెల్టుషాపులు..
- జోరుగా మద్యం విక్రయాలు
- పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ అధికారులు

# కిక్కు ఎనీ టైం.. గురూ..!

**మద్యం షాపులను ప్రభుత్వం.. టెండర్లు వేసి ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెప్పింది. అంతేకాదు టెండర్లలో మద్యం షాపులను దక్కించుకున్న వారు, మద్యం షాపులను పాఠశాలలకు దగ్గరగా, దేవాలయాలు, చర్చిలు, మసీదులకు దగ్గరలో మద్యం షాపులను పెట్టకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే గ్రామాల్లో అనధికారికంగా బెల్టుషాపులు నిర్వహించకూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. మద్యం నిర్వాహకులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. గ్రామాల్లో జన నివాసం ఉన్న చోట, దేవాలయాలకు దగ్గరలో మద్యంం షాపులను పెట్టుకుని యథేచ్ఛగా మద్యం విక్రయాలు చేస్తున్నారు్చ వివరాల్లోకి వెళితే....**



**హాలహర్వి, మార్చి24, ప్రభాతవార్త;**

హాలహర్వి మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రభుత్వం రెండు మద్యం షాపులకు అనుమతినిచ్చింది. గూళ్యం, హాలహర్విలో మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే మద్యంషాపుల నిర్వాహకులు తమ ఆదాయం పెంచుకునేందుకు గ్రామాల్లో తమకు అనుకూలంగా ఉన్న వారి చేత అనధికారికంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. మండలంలో ఊరూరా బెల్టుషాపులు ఉండడంతో మద్యంప్రియులకు మందు పుష్కలంగా దొరుకుతుంది. అంతేగాకుండా గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వాహకులు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులను ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించాలి. హాలహర్వి మండలంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉదయం 8;30 గంటలకే మద్యంషాపులను తెరుస్తారు. ఇక గ్రామాల్లో అయితే బెల్టుషాపులు 24 గంటలు ఆన్ లోనే ఉంటాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో ఎనీ టైం మద్యం విక్రయాలు జరుగుతుండడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు. అంతేగాకుండా మండలంలోని చింతకుంట, బేవినహాల్, సాకిబండ, శిరుగాపురం గ్రామాల్లో బెల్టుషాపుల ముసుగులో కర్ణాటక మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. యథేచ్ఛగా మద్యం విక్రయాలు జరుగుతుండడంతో మద్యంప్రియులు తాగి గ్రామాల్లో గొడవలు సృష్టిస్తున్నారని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గ్రామల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నా సంబంధిత ఎక్సైజ్‌శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.

బెల్టుషాపుల నిర్వాహకులపై చర్యలు- నవీన్, ఎస్ఐ, ఎక్సైజ్‌శాఖ, ఆలూరు

హాలహర్వి మండలంలోని గూళ్యం, హాలహర్విలో మాత్రమే మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం షాపులను నిర్వహించాలి. ప్రభుత్వం ధరలకే మద్యం విక్రయించాలి. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. అనధికారికంగా బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తాం.

## కాపలాదారులారా చేతనైతే.. కాసుకోండి..!

**- సవాలు విసురుతున్న కలప దొంగలు**
**- యథేచ్ఛగా పట్టణ నడిబొడ్డునే వాహనాల్లో కలప తరలింపు**
**- వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న అక్రమార్కులు**



**బేతంచెర్ల, మార్చి24, ప్రభాతవార్త:**

వేసవి కాలం వచ్చింది ఇక రంగంలోకి దిగుతున్నాం కాపలాదారులారా చేతనైతే కాసుకోండి అన్నట్లుగా కలప దొంగలు యథేచ్ఛగా వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టమొచ్చినట్లు వృక్షాలను నరికివేయడం మండలంలో మొదలెట్టారు. పట్టణ నడిబొడ్డు నుండే వాహనాల్లో కలపను తరలిస్తున్నా పట్టించుకోకపోవడం చర్చనీయాంశమైంది. బేతంచెర్ల మండలంలోని వివిధ ప్రాంతాల్లో కలప దొంగలు వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి పెద్ద పెద్ద వృక్షాలను పట్టపగలే నేలకు రాలుస్తున్నారు. ఓ పక్క పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమంటూ ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే వేసవి వచ్చిందంటే చాలు పొలాల గట్లనున్నా పెద్ద పెద్ద వృక్షాలను, అటవీ ప్రాంతంలో ఉన్న వృక్షాలను యథేచ్ఛగా నరికివేయడం జరుగుతుంది. వాటిని కాపాడాల్సిన అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మరింత కలప దొంగలు రెచ్చిపోతున్నారు. పెరట్లో పెంచుకున్న చెట్లను సైతం కొట్టి వేయాలంటే ప్రభుత్వ అనుమతులు ఉండాలని కేసులో మోపే అధికారులు పొలాల్లో ఉన్నటువంటి వృక్షాలను యథేచ్ఛగా నరికివేసే వారిపట్ల ఎందుకింత ఉదాసీనత చూపుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగా ప్రతి అధికారి నిత్యం సంచరించే మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా కలపను వాహనాల ద్వారా తరలిస్తున్నా సంబంధిత అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా కలప దొంగలు విసురుతున్న సవాళ్లను కాపలదారులు స్వీకరించి భవిష్యత్ తరాల కోసమైనా వారి ఆట కట్టించాలని పలువురు కోరుతున్నారు.



# ఇంటి ఆడపడుచుకు..చీర..సారెతో..!

(మొదటి పేజీ తరువాయి ) :

కన్నడికుల ఆడపడుచు.. పురాణాల ప్రకారం శివ భక్తురాలైన బ్రహ్మరాంభ కన్నడ ప్రాంతానికి చెందిన వారు స్వప్నంలో సాక్షాత్కరించిన పరమేశ్వరుడ్ని వరించారు. శివుడు ఓ భ్రమరాన్ని(తుమ్మెదను) చూపించి అది నిలచిన చోటుకు వేస్తే తానే వరిస్తానని స్వప్నంలో చెప్పడంతో అమ్మవారు భ్రమరాన్ని అనుసరించారు. ఆ తుమ్మెద శ్రీశైలం వద్ద ఆగింది. అక్కడ వృద్ధరూపంలో ఉన్న పరమేశ్వరుడు వచ్చి స్వప న్నంలో కనిపించింది తానె నన్ని చెప్పడంతో అమ్మవారు అయ్యవారిని వివాహం ఆడారు. అందుకే శ్రీశైలంలో వృద్ధ మల్లికార్జునస్వామి ఆలయం ఉంది. కన్నడిగురాలైన భ్రహ్మరాంభిక దేవి మల్లికార్జునస్వామి వరించడంతో కన్నడికులు అమ్మవారిని తమ ఆడపడుచుగా బావించి ఏటా శ్రీశైలానికి సారె తెస్తారు.

**కన్నడ చక్రవర్తుల పాలనలో...** 15వ శతాబ్దం నుంచి శ్రీశైలం క్షేత్ర పరిపాలన వ్యహరాలను ఎక్కువగా కన్నడ చక్రవర్తులు, నవాబులు చూసుకున్నారు. శ్రీశైల పీఠాదిపత్యం సహితం కన్నడికుల శిష్యపారం పర్యంలోనే నేటికి కొనసాగుతుంది. అప్పట్లో కన్నడ చక్రవర్తులు తదనంతర కాలంలో పీఠాధిపతులు ఉగాది పర్వదినానికి పాదయాత్రగా శ్రీశైలానికి చేరుకొని భ్రమరాంబకి పుట్టింటి సారెను సమర్పించేవారు. శ్రీశైలానికి వచ్చే నల్లమల అటవీ మార్గంలో పాదయాత్రీకులు సేదతీరేందుకు రక్షణ వసతి సౌకర్యాలను శ్రీ కృష్ణదేవరాయులు ఏర్పాటు చేయించారని చరిత్ర చెబుతుంది. గుప్తనిధులు ఉంటాయని బావించి వీటిని దుండగులు ద్వంశం చేశారు. అటవీ మార్గంనా వృక్షాల నీడలో సేద తీరుతూ చేదుకో మల్లన్న.. ఆదుకో మల్లన్నా.. ఓం నమ:శివాయా అంటూ వంద కి.మీ దూరం నడుస్తారు. శ్రీశైలానికి బయలు దేరే ముందు కన్నడికులు తమ ఇంట్లో అఖండ జ్యోతిని వెలిగించి వస్తారు.. ఈ జ్యోతి మల్లన్న దర్శనం అనంతరం ఇంటికి తిరిగి వెళ్లే వరకు వెలుగుతునే ఉంటుంది. కన్నడికుల సుదూర పాదయాత్ర.. కర్నటకలోని బైచ్‌వాల్, కన్నల్ని, కూడలి, కెంపాలి, సోలాపూర్, బాగల్‌కోట, అత్తిని, బళ్లారి, గుల్బర్గ, హుబ్లి, సింధిని, కచునూర్, అరికెరా, రాయచూర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వందల కి.మీ దూరంలో ఉన్న శ్రీశైలానికి భక్తులు పాదయాత్రగా బయలు దేరుతారు. సుమారు నెల రోజుల ముందే పాదయాత్ర ప్రారంభిస్తారు. వార్షిక ఖర్చులో శ్రీశైల క్షేత్ర యాత్ర కోసం ప్రత్యేకంగా కేటాయిస్తారు. కన్నడికుల రాకతో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు పట్టణంలో వారం రోజుల పాటు సందడి వాతవరణం నెలకొంటుంది. బ్రహ్మరాంభిక దేవి, మల్లికార్జున స్వామి అమ్మవార్లకు కావడి తీసుకెళ్తే వందలాది మంది భక్తాదులు రహదారి పొడవున కనిపిస్తూ ఉంటారు. వెంకటాపురం తర్వాత అటవీ మార్గంలో వెళ్లే క్రమంలో కావాల్సిన సామాగ్రిని ఆత్మకూరులోనే కొనుగోలు చేసుకుంటారు. దీంతో దుఖాణాలలో రద్దీ నెలకొంటుంది. నల్లమలలో పోటెత్తిన కన్నడికుల భక్తి బ్రహ్మరాంభికదేవి, మల్లికార్జునస్వామి ఆశీస్సుల కోసం నెలనెలతరబడి పాదయాత్రగా వెళ్తున్న కన్నడికుల భక్తితో నల్లమల అంతా పోటిత్తిన భక్తజనం కనిపిస్తారు. కన్నడికులతో వెంకటాపురం అడవి మార్గం నుంచి నాగులూటి వీరభద్రాలయం, పెచ్చెర్వు, భీమునుకొలను, శిఖరం మీదుగా భక్తాదులు పాదయాత్రగా వెళ్తారు. అటవీ మార్గం మధ్యలో కన్నడికుల ట్రస్టు స్వచ్ఛంద సేవా సంస్థల ఆద్వర్యంలో కావాల్సిన బోజన శిబిరాలు, మంచినీటి వసతులు కల్పించుకుంటారు. నల్లమల అంతా కన్నడికుల భక్తి జనంతో పోటెత్తడంతో ఈ ప్రాంతం అంతా శ్రీశైలం బ్రహ్మరాంభిక మలి ్లకార్జునస్వామి నామ స్మరణమే వినిపిస్తుంది.

## హస్టల్ విద్యార్ధులపై.. పాశవిక దాడి..!

(మొదటి పేజీ తరువాయి ) :

కర్నూలుకు చెందిన మహేష్ అనే విద్యార్థి గత రెండేళ్ల నుంచి పదవ తరగతి పరీక్షలను రాస్తూనే ఉన్నా .. ఉత్తీర్ణతను సాధించుకోలే పోయ్యాడు. దీంతో ఎలాగైనా ఈ ఏడాదైనా పరీక్షలో పాస్ కావాలనే ఆశతో కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో కంపార్టుమెంటల్ కింద పరీక్ష రాసేందుకు ఫీజు చెల్లించాడు. ఆ తరువాత ప్రైవేట్ విద్యార్థి ఇక్కడే ఉన్న ఎస్సీ హస్టల్‌ల్లో ఉండేందుకు వార్డెన్ అనుమతితో చేరాడు. అయితే ఆ విద్యార్థి చదువుకునే రోజుల్లోనే జులాయిగా తిరగడం,మాట వినక పోతే తోటి విద్యార్థులతో గొడవలు పెట్టుకోవడంతో పాటు తరుచూ గొడవలకు దిగేవారని తెలిసింది. అయితే ఇక్కడి హస్టల్ వార్డెన్ ప్రైవేట్ విద్యార్థి గుణగనాలను గమనించకుండా ప్రవేశం కల్పించడం గమనార్హం. ఆ తరువాత కూడా మహేష్ బుద్దిగా ఉండకుండా హస్టల్‌ల్లో చదివే విద్యార్థులపై ఉన్న నాలుగు రోజుల్లో కూడా నిత్యం గొడవలు పెట్టుకుంటున్నా వార్డెన్ పట్టించుకోలేదని తెలుస్తోంది. ఇదే చనువు తీసుకొని గత వారం రోజుల కిందట ఇక్కడ 7,8వ తరగతులు చదివే ముగ్గురు విద్యార్థలతో గొడవ పెట్టుకున్నాడు. తనకు బయటకు వెళ్లి తాను చెప్పిన సరుకులను తీసుకురావాలని హుకుం చేశాడు. ఆ మాటలు వినలేదనే అక్కస్సుతో ఆ ముగ్గురు విద్యార్థులపై విచక్షణారహితంగా బెల్టుతో,కాలు,చేతులతో తంతున్నా అక్కడి కమాటి,వంట మనిషులు కానీ అక్కడ రాలేదు. అన్నా మమల్ని వదిలేయన్నా కాళ్లవేల పడి అర్థించినా పాశవికంగా అరగంట సేపు చితకబాదాడు. అంతే గాక ఈ సంఘటనను మరో విద్యార్థితో సెల్ ఫోన్‌లో రికార్డు చేయించడం పట్ల ఆ ప్రైవేట్ విద్యార్థి సాడియిజం బయటపడింది. ఈ సంఘటన జరిగిన వారం రోజులైన బయటకు పొక్కకుండా ఆపిన వారు ఎవ్వరు.. ఇదే సంఘటన సోమవారం ఉదయం మళ్లీ సోషల్ మిడియాల్లో వైరల్‌గా మారడం వంటి నిజ,నిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

**విద్యార్థులపై దాడికి పాల్పడిన మైనర్ విద్యార్థిపై కేసు నమోదు :** కోడుమూరు ప్రభుత్వ ఎస్సీ బాలుర హస్టల్స్‌లో చదివే విద్యార్థులపై దాడికి పాల్పడ్డ ప్రైవేట్ మైనర్ విద్యార్థిపై కేసు నమోదు చేశామని సి.ఐ తబ్రేజ్ తెలిపారు. అంతే గాక ఈ సంఘటనపై పూర్తిగా ధర్యాప్తు చేసి మరిన్ని వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

**హస్టల్ వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి :** విద్యార్థులపై దాడికి పాల్పిడిన ప్రైవేట్ విద్యార్థి మహేష్‌ను కఠినంగా శిక్షించాలని స్థానిక విద్యార్థి సంఘాల ప్రతినిధులు, శ్రీరాములు,ఆనంద్‌బాబు,అబూబకర్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు లింగం బాలక్రిష్ణయ్య,మాల మహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మునుస్వామి,సిపిఐ నాయకులు హమాలి రాజు డిమాండ్ చేశారు. అంతే గాక ఈ దాడికి నిర్లక్ష్యం వహించిన హస్టల్ వార్డెన్‌తో పాటు అక్కడ పనిచేసే వర్కర్లను తక్షణమే బాద్యతల నుంచి తప్పించాలన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ కార్యక్రమఆహ్వానాన్ని తిరస్కరించాలని యస్ డి పి ఐ

**హులగుంద మార్చి24, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఎస్ డి పి ఐ పార్టీ తిరస్కరిస్తుందని ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు హమీద్ అన్నారు ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన హులగుంద లోని ఎస్ డి పి ఐ పార్టీ కార్యాలయం నందు పత్రిక విలేకరుల తో సమావేశం నిర్వహించరు. ఈ సమావేశంలో ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ జె పి సి కమిటీ వక్ఫ్ సవరణ బిల్లు 2024 నందు ముస్లిం సమాజానికి అత్యంత ప్రమాదకరమైన మరియు రాజ్యాంగ విరుద్ధంగా బిజెపి నాయకులు ప్రతిపాదించిన 14 సవరణ లను ఏకపక్షంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జె పి సి)నందు ఆమోదించుకొని. 2025 మార్చు 25వ తేదీన పార్లమెంట్ సమావేశాలలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం పొందేఅందుకు బిజెపి సిద్ధంగా ఉంది. కేంద్రంలోబిజెపి ప్రభుత్వాన్ని అన్ని విధాల సహకరిస్తున్న టిడిపి ప్రభుత్వం కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈనెల పార్లమెంటు సమావేశాల లో ప్రవేశపెట్టనున్న వాక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు తమ వైఖరిని నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించని కారణంగా టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం సమాజం నిరాకరించాలని కోరుతూ సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తీర్మానించింది అన్నారు ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ కార్యదర్శి కే సలాం మరియు హాఫీజ్ అల్లబకాష్ తదితరులు పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్య తప్పవు

**హులగుంద మార్చి24, ప్రభాతవార్త;** ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై దిలీప్ కుమార్ హెచ్చరించారు ఈ సందర్భంగా సోమవారం హోళగుంద ఎస్సైగా బాధితులు చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా.. హోళగుంద పోలీస్ స్టేషన్ కు వచ్చామన్నారు అనంతరం హోళగుంద మండలం.. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.. పంపాపతి. దిడ్డి వెంకటేష్. ఎర్రి స్వామి. గజ్జహల్లి ముల్లానబిరసూల్ షేక్షావలి ఆంజనేయులు. తిప్పన్న ఎస్ ఐ కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు పార్టీలకు అతీతంగా సేవలు అందించి.. మండలంలోని గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడాలని.. తెలియజేశారు

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు డి ఈ ఓ శ్యాముల్

**హులగుంద మార్చి24, ప్రభాతవార్త;** ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నట్లు డీఈవో శ్యాముల్ ఉన్నారు ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ తనిఖీ చేపట్టారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ఎ,బీ, గ్రూపులలో 550 మంది విద్యార్థులకు గాను 541 మంది పరీక్షలు హాజరయ్యారని 9 మంది గైహాజరు అయినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశానని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం పరిచారు. సంబంధి తఎంఈఓ లు, సత్యనారాయణ జగన్నాథం అభినందించారు

## 10.బొల్లవరం గ్రామంలో నీటి సమస్యను పరిష్కారించాలి

**నందికొట్కూరు,మార్చి 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో ఎస్సీ, బీసి కాలనీలలో గత 20 రోజులుగా మంచినీటి ఏర్పడిందని అయిన అధికారులు పటిక్టంచుకోవడంలేదని వెంటనే పరిష్కారించాలని సి.పి.యం.నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ నాయకులు గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 20 రోజులుగా త్రాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైన అధికారులు స్పందించి మంచి నీటి సమస్యను, అలాగే విధ్యుత్, డ్రైనేజీల సమస్యలు పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.నాగేశ్వరరావు, టి.గోపాలకృష్ణ, సాజిదాబి,మహనంది, నగేష్,దానమ్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సెక్రటరీని సన్మానించిన సిపిఎం నాయకులు

**ఆలూరు,మార్చి 24,ప్రభతవార్త:** న్యాయవాదుల బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన శాకీర్‌ను సిపిఎం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు, సోమవారం స్తానిక కామ్రేడ్ జ్యోతిబసు భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి హోను మంతు, కేపి నారాయణస్వామి మాట్లాడుతు న్యాయవాది షాకీర్ విద్యార్థుల,యువజన సంఘంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి, సిపిఎం పార్టీలో పని చేయడం జరిగిందని, అలాగే ఇప్పుడు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. తనను అభిమానించి సన్మానం చేయడం చాలా సంతోసంగా ఉందని న్యాయవాదిషాకీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ,ఈరన్న, నాగరాజు, వీరేష్, విట్టల్, యువజన సంఘాల నాయకులు మైనా వెంకటేష్,మహిళా సంఘాల నాయకురాలు షేకున్‌బీ, గౌషియాబీ తదితరులు పాల్గొన్నారు.

## 30వ వార్డులో 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

**కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త:** శరీన్‌నగర్ 30వ వార్డులోని వైసీపీ పార్టీకి చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు టిడిపి ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి గౌరు దంపతులు పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రజలకు మేలు జరుగుతుందని అందుకే కూటమి ప్రభుత్వంలోకి వలసలు జరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారు సుమన్, క్రిష్టఫర్, అబ్రహం, బుజ్జి, కిరణ్, శేషు, రాజు, రమేష్, వంశీలు ఉన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కల్లూరు అర్బన్ కనీ ్వనర్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, వీరేంద్రకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా ఆర్వో ప్లాంట్లు.

: చర్యలు తీసుకోవడం లో అధికారులు విఫలం.

**ఆదోని మార్చి 24 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లో మండిగిరి పరిధిలో విచ్చలవిడిగా కొందరు అనుమతి లేకుండా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని రూ వేలకు వేలు సొమ్ము చేసుకుంటూ నాణ్యత లేని నీళ్లను ప్రజలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్వో ప్లాంట్ వాటర్ అంటేనే నాణ్యతతో కూడిన నీళ్ళనే ఉద్దేశంతో ప్రజలు కొనుగోలు చేసి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. మండగిరి పరిధిలో ఆర్వో ప్లాంట్లో రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జనసాంద్రత ఉన్న ప్రదేశాలలో ఆరో ప్లాన్లను విక్రయించడం వల్ల భూగర్బ జలాలు ఇంకిపోతాయని మండిగిరి కాలనీవాసులు పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు వింతలు విన్నవించుకున్న పట్టించకపోవడంతో మండిగిరి కాలనీలోని తిరుమల నగర్ ఎక్స్ టెన్షన్లో ఉన్న కత్తి ఆంజనేయులు పి జి ఆర్ ఎస్ లో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి సోమవారం ఫిర్యాదు చేశారు తమ కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా ఆరో ప్లాంట్ ఏర్పాటు చేసి వేలకు వేల లీటర్లు నీటిని తోడేసి పట్టణ ప్రజలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని. రోజుకు ప్యూరిఫికేషన్ పేరుతో వేల లీటర్ల నీటిని వృధా చేస్తున్నారన్నారు మా కాలిన నందు వారానికి ఒక్కసారి మాత్రమే మంచినీరు వస్తుందని మిగతా సమయంలో కాలనీవాసులందరూ బోరు నీరు మీద ఆధారమన్నారు ఇలా వేలకు లీటర్లు నీటిని తోడుకుంటూ అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధంగా ఇటీవల ఆ వాటర్ ప్లాంట్ వలన వృధాగా పోయే నీటితో రసాయనాలు అధిక గాడత వలన డ్రైనేజ్ కాలువలు దెబ్బతిని మురుగునీరు బోరు నీటిలో కలవడం ద్వారా బోరు నీరు కూడా కలసిత్తమవుతుందని కావున ఆర్వో ప్లాంట్ ను గృహ నివాసస్తులున్న కాలనీ మధ్య నుండి తొలగించాలని సబ్ కలెక్టర్ ను కోరారు

## రేలంపాడు వెంకటేశులు రిజర్వేషన్‌పై విచారణ జరపాలి

**మద్దికెర, మార్చి24, ప్రభాతవార్త;** రేలంపాడు వెంకటేశులు మాదిగ కాదు, బోయ(బీసీ-ఏ) అని, వెంటనే విచారణ జరపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, బండారు చిత్తరంజన్ దాస్ (బీసీఆర్ దాస్) అలియాస్ బి.రంజన్ అన్నారు. ఈ మేరకు సోమవారం మద్దికెరలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేలంపాడు వెంకటేశులు తండ్రి బోయ (బీసీ-ఏ) అని, ఆయన తండ్రి బోయ లక్ష్మన్న అని చెప్పారు. వంశవృక్షం గురించి విచారణ విచారణ జరపాలన్నారు. వారిది రంగారెడ్డి జిల్లా వికారాబాద్ రెవెన్యూ డివిజన్ దరూరు మండలం రేలంపాడు గ్రామానికి చెందిన వారు అని చెప్పారు. నిజ నిర్ధారణ కమిటీకి సంబంధించి తమ కార్యాలయం నుంచి ఇద్దరిని, కర్నూలు, అనంతపురం జిల్లా నుంచి దళిత సంఘాలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులతో కూడిన వారితో పంపితే వంశవృక్షం, ఏ కులం అనే విషయాలు తెలుస్తాయని చెప్పారు. బండారు చిత్తరంజనన్‌ఆస్ (బీసీఆర్ దాస్) అలియాస్ బి.రంజన్ అనే నేను మద్దికెర గ్రామ ఎస్సీ మాదిగ జాతికి చెందినవాడినని, బతుకు నిమిత్తం గత 30 సంవత్సరాల క్రితం అనంతపురం వెళ్లి అక్కడే మందాకృష్ణ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడడం జరిగిందన్నారు. అయితే రిజర్వేషన్ కోసం పనిచేసే నేను మద్దికెర మేజర్‌పంచాయతీ ఎస్సీ రిజర్వ్డ్ అయినప్పుడు, రేలంపాడు వెంకటేశులు ఎస్సీ రిజర్వ్డ్ స్థానం నుంచి పోటీ చేశడని, నాకు తర్వాత తెలిసిందన్నారు. ముందే తెలిసి ఉంటే కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చి నిలుపుదల చేసేఆడినని చెప్పారు. వెంటనే దీనిపై విచారణ జరపాలని ఆయన అధికారులను కోరారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**మిడుతూరు,మార్చి 24,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి ధినోత్సవాన్ని నిర్వహించారు, సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.తిరుపతి మాట్లాడుతు ఇది ఒక అంటు వ్యాధి అని దగ్గడం వల్ల టీబి వ్యాసిల్లి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని, మూడు వారాలకు పైగా జ్వరం వచ్చినట్లు అయితే మరియు దగ్గు గల్ల పచ్చగా పడుతున్నట్లు అయితే గళ్ల పరీక్ష చేయించుకోని మందులు ఆరు నెలలు వాడితే పూర్తిగా తగ్గిపోతుందని ఆయన తెలిపారు. శరీరంలో వ్యధి నిరోదక శక్తి తగ్గినట్లు అయితే క్షయ వ్యాధి త్వరగా వస్తుందని, కాబట్టి బలమైన ఆహారం తీసుకున్నట్లు అయితే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఈ వ్యాధి రాకుండా నివారించ వచ్చునని డాక్టర్.భరత్ తెలిపారు. ఒకప్పుడు సుమారు 60 ఏళ్ళ క్రితం ఈ వ్యాధి ఒక ప్రమాద కరమైనది అని, వ్యాధి నిర్ధారణ చేసినట్లు అయితే మందులతో పూర్తిగా తగ్గుందని, ఏమి భయపడ వలసిన అవసరం లేదని ల్యాబ్ టెక్నీషియన్ సత్నఆరాయణ తెలిపారు. 1882లో మార్చి 24న రాబర్‌కాక్ అనే శాస్త్రవేత్త టీబి బ్యాసిలైనీ కనుగొన్నారని అందువలన మార్చి 24న ప్రపంచక్షయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.శారద, పీజీ డాక్టర్లు మరియు స్టాఫ్ నర్సులు రత్న, రామతులసి, ముత్తు, ఫార్మసీ ఆఫీసర్ శ్రీజ, ల్యాబ్ టెక్నిషియన్ జబీన తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి జడ్పీటిసి కారు బోల్తా

**తుగ్గలి,మార్చి 24,ప్రభాతవార్త:** తుగ్గలి మండలం జడ్పీటిసి పులికొండ నాయక్ కారు బోల్తా పడడంతో స్వల్ప గాయాలతో భయటపడ్డారు. సోమవారం జడ్పీటిసి సొంత గ్రామమైన జొప్ల తాండా నుండి తుగ్గలికి వస్తుండగా గ్రామ సమీపంలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో కారు బెలూన్లు ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది అని స్వల్ప గాయాలతో బయటపడ్డారు బయట పడ్డారని స్తానికులు తెలిపారు.

## జొన్నగిరి గోల్డ్ మైన్స్‌పై నిపుణల సర్వే

- ప్రజల సమస్యలు వివరించిన బోయ క్రాంతినాయుడు

**తుగ్గలి,మార్చి 24,ప్రభాతవార్త:** మండలంలోని జొన్నగిరి గోల్డ్‌మైన్స్‌పై సౌత్ ఆఫ్రికా మైనింగ్ కంపెనీ వారు సోమవారం సంధర్శించారు. మైనింగ్ కార్యకలాపాలపైన ఆరా తీశారు. పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మైనింగ్ నిపుణుల చేత సర్వేపై చర్చించారు. ఈ సందర్భంగా పత్తికొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి బోయ క్రాంతినాయుడు ప్రజల సమస్యలను మైనింగ్ వారి దృష్టికి తీసుకెళ్ళాడు. సిఎస్ఆర్ పనులు,పర్యావరణ సమస్యలు, ఉద్యోగ అవకాశాలు,ల్యాండ్‌లీజు, స్కిల్ డెవలప్మెంట్ తదుపరి అంశాలను చర్చించి, కంపెనీ వారికి రెండు నెలలు గడువు ఇచ్చి పరిష్కారించడానికి కృషి చేయాలని క్రాంతినాయుడు కోరారు. లేని పక్షంలో భవిషత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని న్యాయ పరంగా ముందుకు వెళతామని ఆయన కంపెనీ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సైత్ ఆఫ్రికా మైనింగ్ కంపెనీ నిపుణులు రమేష్, స్తానిక నాయకులు రామకృష్ణ, జగన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి అంతం.. మనందరి పంతం

**కొత్తపల్లె, మార్చి 24, ప్రభాతవార్త:** క్షయవ్యాధి అంతం మనందరి పంతమని క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్ ్యమని వైద్యాధికారులు డా.జబీర్, డా.దీపా నాగవేణి, డా.జమాలుద్దీన్‌లు అన్నారు. వారు సోమవారం మండల కేంద్రం కొత్తపల్లె, ఎర్రమఠం, గోకవరం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల నందు టిబి సూపర్‌వైజర్ చెరకు రవికుమార్, మస్తానయ్యల అధ్వయంలో ప్రపచం క్షయవ్యాధి దినోత్సవం నిర్వహించారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ మార్చి 24 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ బెర్లిన్ విశ్వవిద్యాలయం ఇన్స్టిట్యూట్ అఫ్ హైజిన్‌లోని శాస్త్రవేత్తల బృందం క్షయవ్యాధికి కారణమైన టిబి బాసిల్లాస్‌ను కనుగొన్నట్లు ప్రకటించడం ద్వారా శాస్త్రీయ సమాజాన్ని ఆశర్యపరిచే రోజును వరల్డ్ టిబి డేగా ప్రపంచం గుర్తుచేసుకుంటుందని తెలిపారు. 2025 సంవత ్సరం వరల్డ్ టిబి డే నినాదం అవును మనం టిబిని అంతం చేయగలం కట్టుబడి పెట్టుబడి అందించండితో ముందుకు పోతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలించాలంటే తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలన్నారు. క్షయవ్యాధి తొలిదశలోనే గుర్తించినట్లయితే ఇతరులకు సోకకుండా కాపాడివారమవుతామని తెలిపారు. వైద్యసిబ్బది టిబి ఓడిపోతుంది దేశం గెలుస్తుందని ప్రతిజ్ఞ చేశరు. ఈకార్యక్రమంలో అయా ఆరోగ్యక్షేంద్ర వైద్య సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్ రాఘవేంద్ర, సూపర్‌వైజర్ గుర్రప్ప, దేవ కరుణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రాజేష్, శాంతి, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి,మార్చి 24,ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా దూబచర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన దుండుగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు మహానంది డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో గాంధీపార్కు ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మనువాద చీకట్లను చీల్చిన బహుజన జ్ఞాన శిఖరం రాజా ంగ నిర్మాత డా.అంబేద్కర్‌ను అనేక చోట్ల అవమానాలకు గురి చేస్తున్నారనిఆయన ఆంధోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన వారిని వెంటనే గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠింగా శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈకారక్రమంలో నాయకులు భరత్, తలారి అనుమంతు, రంగస్వామి, రాముడు,నరసింహ్ములు, హనుమన్నచ, రామాంజనేయులు, సిద్దన్న,నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి కాలినడకన వెళ్లె భక్తులకు అన్నదానం

**పాములపాడు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త:** ఉగాది సందర ్భంగా కర్నాటక నుండి శ్రీశైలానికి కాలినడకన వెళ్లె కన్నడ భక్తులకు లింగాల గ్రామంలో పిక్కిలి బాదర్లు, నవీన్ కుమార్ గత మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం మరియు మజ్జిగ పంపిణి చేశారు. కన్నడ భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఉగాది సందర్భంగా వారి రాష్ట్రం నుండి శ్రీశైలానికి కాలినడకన వెళ్తు ఆంధ్రప్రదేశ్‌లో కాలినడకన వెళ్ల మార్గ దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తు శ్రీశైలానికి చేరుకుంటారని వారికి అన్నదానం చేయడం మాకెంతో అదృష్టంగా భావిస్తు_న్నామని తెలిపారు.

## ఆలమూరులో క్షయవ్యాధి ర్యాలీ

రుద్రవరం, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని ఆలమూరు ప్రాధమిక ఆరోగ్యకే ంద్రం పరిధిలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యాధికారి అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పిల్లలకు బిసిజి టీకాలు వేయించుకోండి, క్షయరాకుండ కాపాడుకోండి, డాట్స్ చికిత్సతో క్షయ పూర్తిగా నమయవుతుంది, చేయిచేయి కలుపుదాం క్షయవ్యాధిని అరికడదాం అంటూ ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న క్షయవ్యాధికి సంబంధించిన మందులను ఉచితంగా పొంది వ్యాధి నుంచి విముక్తులై జీవితకాలాన్ని పెంచుకోవాలని వైద్యాధికారి అమర్నాథరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సిబ్బంది, ఆశవర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆదోనిటౌన్, మార్చి24, ప్రభాతవార్త;** క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, సెంట్రల్ వర్కింగ్ మెంబర్లు డా.గోపీనాథ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా ఆదిత్య నర్సింగ్‌హోం ఆవరణలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆదోనిశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి రోజురోజుకు ఎక్కువ కావడమేగాకుండా తీవ్రంగా కూడా మారుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాబోయే సంవత్సరాల్లో క్షయవ్యాధి నివారణ కోసం అన్ని దేశాలు, అన్ని ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. రానురానూ మందులకు లొంగని క్షయవ్యాధి ఎక్కువ అవుతున్న కారణంగా క్షయవ్యాధి మందులు ఎలా వాడాలి, ఎన్ని రోజులు వాడాలి అనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చాలామందికి టీబీ అంటే దగ్గు, జ్వరం, దగ్గినప్పుడు రక్తం పడడం అని అనుకుంటారని, కానీ క్షయవ్యాధి అనేది శరీరంలో ఏ భాగానికైనా రావొచ్చనేది గుర్తించుకోవాలన్నారు. క్షయవ్యాధి వచ్చినట్లు అనుమానం వచ్చిన వెంటనే నిపుణులైన డాక్టర్‌ల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకుని తగినవిధంగా డాక్టర్ల సలహాలను పాటించాలన్నారు. క్షయవ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో ఐఎంఏ మెంబర్లు డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఆదిత్యకుమార్, డాక్టర్ వసుధరాణి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణ మన అందరి బాధ్యత

ఆర్‌డిఓ నాగజ్యోతి

**ఆత్మకూరు,మార్చి24,ప్రభాతవార్త:** క్షయ నివారణ మన అందరి బాధ్యత అని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజో ్యతి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రగతి హైస్కూలు నందు ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవం సందర్భంగా డాక్టర్ రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాల వేశారు. క్షయ వ్యాది బ్రోచర్ ఆవిష్కరించారు. ముందుగా ప్రగతి హైస్కూలు కరస్పాండెంట్ రాఘవ, సీనియర్ ట్రిట్‌మెంట్ సూపర్‌వైజర్ కల్లూరి పెద్ద మస్తాన్నయ్యలు ఆర్‌డిఓకు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెరిబా రాజు, సిబ్బంది, ప్రగతి హైస్కూలు ప్రదానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గోన్నారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో... ప్రపంచ క్షయ వ్యాది నివారణ దినోత్సవం సందర్భంగా మెడికల్ అఫీసర్ రాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సౌకత్, కవిత, నాగరాజు, సీనియర్ సూపర్‌వైజర్ కల్లూరి పెద్ద మస్తాన్నయ్య, ల్యాబ్ టెక్నిషియన్ రవికుమార్, సుజాత, రమేష్, నవీన్, ప్రసాద్, జబివుల్లా, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## 26న డ్రగ్ రిసిస్టెన్స్ ఇన్ ట్యుబర్క్యులోసిస్ అంశం పై వెబినార్

**బనగానపల్లె, మార్చి24, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జంతుశాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేది నుండి డ్రగ్ రిసిస్టెన్స్ ఇన్ ట్యూబర్క్యులోసిస్ అనే అంశం పై అంతర్జాతీయ అంతర్జాల వెబినార్ నిర్వహించబడుతుందని డాక్టర్ మహమ్మద్ గౌస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత మరియు అధ్యాపకులు వెబినార్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వెబినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం క్షయ వ్యాధి గురించి అవగాహన, క్షయ వ్యాధిని కలిగించే బ్యాక్టీరియా, దాని చికిత్సని వినియోగించే ఔషధాల పై ఆ బ్యాక్టీరియ పెంపొందించుకునే నిరోధకత గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబునాథ్, సూర్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, నాగరాజారెడ్డి, బడే సాహెబ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమం పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

**బనగానపల్లె, మార్చి24, ప్రభాతవార్త:** పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సీడీపీవో ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో 0-6 సంవత్సరాలలోపు పిల్లలకు బాల్య సంరక్షణ మరియు విద్యను ప్రోత్సహించే అంశం పై అవగాహన కల్పించామన్నారు. 0-3 సంవత్సరాలలోపు పిల్లలకు నవచైతన్య, 3-6 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్‌శీలా అనే కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించడానికి నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కరిక్యులమ్ గురించి పోషణ 2.0 మరియు సాక్ష్యం అంగన్‌వాడీ ఎస్‌ఎఎం-ఎంఏఎం నిర్వహణ, సూక్ష్మపోషకాల లోపాలు మొదలైన వాటితో సహపోషకాహారం పై అంగన్‌వాడీ కార్యకర్తల అవగాహనను బలోపేతం చేయడమని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చిట్టెమ్మ, లక్ష్మిశైలజ, సాలమ్మ, జమీలాలు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

## రోడ్ల విస్తరణ పనులు వేగవంతం

**ఆదోని అర్బన్,మార్చి 24,ప్రభాతవార్త :** పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పురప్రజలు నానా అవస్థలు పడుతుండడంతో అధికారులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస భవన్ లైన్‌లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అలాగే టౌన్‌లో వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య ఉన్న చోట అక్రమ నిర్మాణాలను తొలగిస్తూ ముందుకు వెళుతున్నారు. ప్రధానంగా బంగారు బజార్ రోడ్డులో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉండడం వలన ఆ రోడ్డులో కూడా 40అడుగులు లేక అంతకుమించి వెడల్పు చేసేవిధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రేపో..మాపో..ఆ రోడ్లు కూడా విస్తారంగా చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు మరికొన్ని రోడ్డు విస్తరణ పనులు కూడా చేయనున్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా మున్సిపల్ అధికారులు చేపడుతున్న ఈ పనులకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది.

## ఏఐకెఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నాగరాజు ఎన్నిక పట్ల హర్షం..!

**ఆదోని అర్బన్,మార్చి 24,ప్రభాతవార్త :** అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) జాతీయ కార్యవర్గ సభ్యులుగా కామ్రేడ్ నాగరాజు ఎన్నికవడం హర్షణీయమని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సత్యన్న అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సత్యన్న మాట్లాడుతూ ఈ నెల 21,22,23వ తేదీల్లో మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణంలో జరిగిన ఏఐకెఎంఎస్ 3వ జాతీయ మహాసభలు ఘనంగా జరిగాయన్నారు. ఈ మహాసభలలో మొదటిరోజు నాందేడ్ పురవీధుల్లో ర్యాలీ,బహిరంగ సభ జరిగిందని తెలిపారు. రెండ్రోజుల పాటు జరిగిన ప్రతినిధుల సభలో జాతీయ-అంతర్జాతీయ పరిస్థితులు,ప్రస్తుతం దేశ రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం,వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల దోపిడీ, కేంద్ర,రాష్ట్ర పభ్రుత్వాలు వ్యవసాయ రంగంపై ప్రవేశపెట్టిన చట్టాలు,పాలసీలు మీద వక్తలు ప్రసంగించారన్నారు. అలాగే ఈ మహాసభల్లో ప్రతినిధులు నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకుందన్నారు. ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులుగా పి టాన్యా(ఏపి), జాతీయ ప్రధాన కార్యదర్శిగా అశోక్ ఘూయల్(మహారాష్ట్ర)తో పాటు 17మంది జాతీయ కార్యవర్గ సభ్యులలో కర్నూలు జిల్లా నుండి కామ్రేడ్ కె నాగరాజును జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు.త్వరలో ఈ ప్రాంతాల్లో పర్యటించి సభలు,సదస్సులు,ఆందోళనలు నిర్వహించాలని కార్యవర్గం తీర్మాణించిందన్నారు. ఏఐకెఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా కామ్రేడ్ నాగరాజు ఎన్నికైనందుకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కె చెన్నకేశవులు,పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ,రాష్ట్ర నాయకులు సోమశేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బాలరాజు,బాబు,పివైఎల్ జిల్లా నాయకులు మునెప్ప,ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు హనుమంతు,ప్రకాష్, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల విచారణ

**బనగానపల్లెరూరల్, మార్చి24, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామంలో పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల అధికారులు విచారణ చేపట్టడం జరుగుతుంది. ఈ మేరకు గ్రామ సచివాలయ అధికారులు నాయక్, సుభాష్, వరప్రసాద్‌లు మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో ప్రజలు, రైతులు తమ సమస్యల పట్ల అర్జీని సమర్పించడం జరిగిందని ఆయా సమస్యల పట్ల అధికారులు పరిష్కారం చూపారా లేదా అనే అంశం పై ఫిర్యాదుదారుల ఇంటి దగ్గర ఫీడ్ బ్యాక్ నమోదు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడిశల రామసుబ్బారెడ్డి, నారపురెడ్డి, రామసుబ్బారెడ్డి, శివనాగిరెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, ఉసేన్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

**:-మంత్రాలయం ఇంఛార్జ్ ఎంపిడిఓ రాధ**

మంత్రాలయం,మార్చి 24,ప్రభాతవార్త:మండలంలోని అన్ని గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలు అందించాలని ఇంఛార్జ్ ఎంపిడిఓ రాధ అన్నారు.సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సచివా లయ ఉద్యోగులు ప్రభుత్వం అప్పగించిన విధులను తప్పకుండా నిర వ్వహిం చాలన్నారు.గ్రామంలో వివిధ రకాల సర్వేల సేవలను పూర్తి చేయాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నాఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు.మండలంలోని అన్ని



గ్రామాల్లో తాగునీటి సమస య్య రాకుండా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటరాముడిని ఆదేశించారు.వేసవికాలం రావడంతో ముందస్తు ప్రణాళికలు వేసుకొని తాగునీటి ఎద్దడిని నివారించాల న్నారు.అనంతరం తమపొలంసమస్య పరిష్కరించాలంటూ గ్రామనికి చెందిన రైతు పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు విన్నవించడంతో భూమికి సంబంధించిన రైతును పిలిపించి మాట్లాడారు.వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు వినియోగించండి

**- ప్రతిరైతుకు విశిష్ట సంఖ్య గుర్తింపు కార్డు - ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, మార్చి 24, ప్రభాతవార్తః**

ప్రకృతి వ వ్యసాయ పద్దతుల్లో సాగుచేసిన కూరగాయాలు, ఆహార ఉత్పత్తులను వినియోగించాలని ఏవో పవర్‌కుమార్, ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కారా య్యలయంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను ఏవో, ఎంపీడిఓలు మాట్లాడుతూ అని న్న ప్రభుత్వ పథకాలకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి వ్యవసాయ భూములు రైతులు సంబంధిత రైతుసేవా కేంద్రం వద్ద రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మండలంలోని గుంతకందాల, వేల్పనూరు గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగుచేసిన కూరగాయాలు, ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యను తగ్గించి ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్డి మురారి, ఏపీఎం సుగుణ పాల్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నజీర్, శ్రీనివాసులు, కృష్ణస్వామి, శివమ్మ, రామయ్య, తులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 30న లక్ష్మాపురంలో వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

**పగిడ్యాల, మార్చి 24,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో ఈ నెల 30వతేదీన ఉగాది - రైతు సంబరాలలో బాగంగా అఖలభారత స్థాయి న్యూకేటగిరి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు గ్రామ ప్రజల, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు టిడిపి నాయకులు మద్దిలేటి గౌడు, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, సిఎం షమీన్ అయ్యన్న తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నిలిచిన వృషభరాజములకు మొదటి బహుమతి రూ. 40,000, రెండవ బహుమతి రూ. 30,000లు, మూడవ బహుమతి రూ. 20,000లు, నాల్గవ బహుమతి రూ. 15,000లు, ఐదవ బహుమతి రూ. 12,000లు, ఆరవ బహుమతి రూ. 8,000లు దాతల చేతులమీదుగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ జయసూర్య, ఎంపిటిసి సభ్యురాలు, ఈడిగె గౌరమ్మ ప్రారంభిస్తారన్నారు. ఆశక్తి గల వృషభరాజముల యజమానులు 30వతేదీలోపు ప్రవేశరుసుము రూ. 500లు చెల్లించాలనీ ఈ క్రింది సెల్ నెంబర్లు ఇ.మద్దిలేటిగౌడు, 7702627036, ఎన్.భూషిగౌడు 9177589259, కె.గోవిందు 9701631367,ఎన్.రాఘవేంద్రగౌడు 8790107283,ఎస్.నరసింహా 8142943791 సంప్రదించాలనీ కోరారు. వృషభరాజముల యజమానులకుభోజనవసతి కల్పించడం జరుగుతుందనీ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పుష్పరాజు, అర్జునరాజు, వార్డు సభ్యులు ఉశేనాలం, నాగేంద్రగౌడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రసాయన రహిత ఉత్పత్తులను అందించాలి

**- తహశీల్దార్ శివరాముడు**

**పగిడ్యాల, మార్చి 24,ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రజలకు రసాయన రహిత ఉత్పత్తులను అందించాలనీ తహశీల్దార్ శివరాముడు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆవరణంలో పగిడ్యాల యూనిట్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రకృతి వ్యవసా పద్దతిలో పండించిన కూరగాయలు , ఆకుకూరలుతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను తహశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ది అధికారిణి శ్రీమతి సుమిత్రమ్మ, మండల వ్యవసాయశాఖ అధికారి జ్యోతికుమార్, ఏపిఎం కళావతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివరాముడు, మండల వ్యవసాయశాఖ అధికారి జ్యోతికుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయన్ని ఇలాగే కొనసాగించాలనీ ప్రజలకు రసాయన రహిత ఉత్పత్తులను అందించి ప్రకృతి వ్యవసయాన్ని ముందుకు తీసుకెళ్లాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల యూనిట్ ఇన్‌చార్జ్ పి.సుబ్బమ్మ, జి.ఉపేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలతో ఆరోగ్యం పదిలం

**రుద్రవరం, మార్చి 24, ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు, ఆకుకూరలు తినడం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చునని ప్రకృతి వ్యవసాయ ఎంసిఆర్‌పి శివశంకర్, ఎంసిఆర్‌పిల్2గౌరీలు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆకుకూరలు, కూరగాయల ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఈ ఆకుకూరలను వివిధశాఖలకు చెందిన అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయసిబ్బంది మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని నరసాపురం, మందలూరు గ్రామాల్లో యూనిట్ ఏర్పాటుచేసి అన్ని రకాల ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయపద్ధతులతో పండిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు ఆకుకూరలు తినడం వల్ల మనుషుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయపద్ధతులు రైతులు పాటించడం వల్ల వాతావరణంలో కాలుష్యం తగ్గుతుందన్నారు. భూమిసారవంతమవుతుందన్నారు. రైతులకు అతి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వస్తుందనా న్నారు. ఎటిఎం మోడల్ వల్ల రైతులకు నిరంతర ఆదాయం వస్తుందన్నారు. అందువల్ల రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు సుధాకర్, సుబ్బరాయుడు, నరసింహ, ఇసాక్, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాల రక్షణ కోసం చర్యలు తీసుకోండి.

**: కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**

**ఆదోని మార్చి 24 ప్రభాతవార్త.**

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు మెయిన్ రోడ్డు పైన కొంతమంది ఒక్కొక్కరు రెండు మూడు షెడ్లు నిర్మాణం చేసుకుని యాభైవేల రూపాయలు అడ్వాన్స్ మరియు నెలకు మూడు వేల రూపాయలు బాడుగలు వసూలు చేసుకుని మున్సిపాలిటీ రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారని 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తంచేశారు.గత నెల రోజులుగా మున్సిపల్ కమిషనర్ కృష్ణ కి విన్నవించుకోవడమే కాకుండా వినతిపత్రాలు ద్వారా తెలియచేసిన ఎటువంటి ఫలితం లేకపోవడంతో ఈరోజు ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ కలిసి స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందని లలితమ్మ తెలిపారు.ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి కబ్జాదారుల నుండి మున్సిపల్ ఖాళీ స్థలాలకు విముక్తి కలిగిస్తారని నాతో పాటుగా మా వార్డు ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారని కౌన్సిలర్ లలితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమములో ఆదోని పట్టణ సౌత్ జోన్ బిజెపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, బిజెపి నాయకులు నబీరసూల్,వెల్లాల మధుసూదనశర్మ పాల్గొన్నారు.

# 24, 25తేదీల్లో ప్రత్యేక గ్రామసభలు

**రుద్రవరం, మార్చి 24, ప్రభాతవార్త :** మండలంలో స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పేదరిక నిర్మూలనకు చేరుకోవడానికి, సదరు వనరులను వినియోగించుకోవడానికి పి4 పాలసీ అనే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రుద్రవరం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి సోమవారం తెలిపారు. ఇందుకు సంబంధించి మండలంలోఈనెల 24, 25తేదీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు.ఈనెల 24న ఆలమూరు, బీరవోలు, చిలుకలూరు, చిన్నకంబలూరు, చిత్రేనిపల్లె, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. 25న చందలూరు, డి.కొట్టాల,ఎర్రగుడిదిన్నె, హరినగరం, కోటకొండ, యల్లావత్తుల, పేరూరు, కొండమాయపల్లె, మందలూరు, నరసాపురం, పెద్దకంబలూరు, ఆర్.నాగులవరం, రుద్రవరం, శ్రీరంగాపురం, టి.లింగందిన్నె గ్రామాలో నిర్వహిస్తున్నామన్నారు.

# ఎమ్మిగనూరులో (జీటీ )రీ సర్వే పూర్తి. తహసీల్దార్

**ఎమ్మిగనూరు, మార్చి 24**

**ప్రభాత వార్త :**



ఎమ్మిగనూరు మండల పరధిలోని 3 గ్రామాల్లో దాదాపు 7586 .57 ఎకరాలు భూమి (జీటీ) గ్రౌండ్ ట్రూత్ ను రీ సర్వే పూర్తి చేశామని తహసీల్దార్ శేషఫణి ప్రభాత వార్తకు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రభాత వార్త ప్రతినిధి తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూమల రీ సర్వే ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మండలంలో పకడ్బందీగా రీ సర్వే అమలు చేస్తున్నామని మండలంలోని కడిమెట్ల,ఎర్రకోట, సిరాళ్ళ దొడ్డి గ్రామాలలో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ను పూర్తి చేశారు. ఈ గ్రామాలలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నవ్య, సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శేషఫణి అందుబాటులో ఉంటూ రైతులకు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కొన్ని సాంకేతికపరమైన సమస్యలను సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెల్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే పనులు ఒత్తిళ్ల ఎన్ని ఉన్నా కూడా కార్యాలయానికి పనుల కోసం వచ్చే వారి సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తూనమ్మాని మండలంలోని వీఆర్ఓ లను సమన్వయం చేస్తూ ప్రజల కు ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు చేయడానికి చర్యలు తీస్కొన్నాము అని తహసీల్దార్ తెలిపారు.

# మా గ్రామస్తులకు ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వండి

**- మా గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటుచేయాలి..**

**వెల్దుర్తి,మార్చి24,ప్రభాతవార్త :** మా గ్రామంలోని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రామపెద్దలు,తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు మండల తహశీలా ్దర్ చంద్రశేఖర్‌వర్మకు వినతిపత్రం ఇచ్చారు.గ్రామ పొలిమేరలోని 240-1ఏలో 4.99 ఎకరాలు,240-బిలో 4.87 ఎకరాలు,240-సిలో 3.99 సెంట్ల భూమి ఉందని వెంకటరాముడు సర్వేనెంబర్లతో వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.గతంలో ఇదే స్థలంలో మా గ్రామంలోని నిరుపేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని తాము కోరగా వేరేచోట ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు.మాకు పైన తెలిపిన సర్వేనెంబర్‌లో ఇళ్లస్థలాలు ఇవ్వాలని జిల్లాకలెక్టర్‌కు సైతం విన్నవించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామస్తులు రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

**- మా గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటుచేయాలి..**

మండలంలోని గుంటుపల్లి గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటుచేయాలని కోరుతూ గ్రామపెద్దలు,తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.దాదాపుగా గుంటుపల్లి గ్రామంలో దాదాపు 2400 మంది జనాభా కలదు.మా గ్రామంలో ఎంపి,ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌బూత్‌లు వచ్చాయన్నారు.మా గ్రామంలో గ్రామసభ లేదు.మ ఆగ్రామ ప్రజల సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదు.న్నికల సమయంలో వచ్చి పోటీపడి ఓట్లకై డబ్బులు పంపిణీ చేస్తారు.ఎన్నికల తర్వాత తమ గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడం లేదని,తమ గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటుచేస్తే గ్రామసర్పంచ్ తమ గ్రామానికి చెందిన వారు ఎన్నుకోబడతారు.అప్పుడు తమ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుంటామన్నారు.మా గ్రామానికి గ్రామపంచాయతీగా ఉన్న సూదేపల్లి గ్రామపంచాయతీకి వెళ్లేందుకు తమ గ్రామ ప్రజలు 6 కిలోమీటర్ల దూరంలో ఉంది.ఈ వివరాలన్నింటిని వినతిపత్రంలో పొందుపరచినట్లు జిల్లాకలెక్టర్ స్పందించి తమ గ్రామ ప్రజల కోరికలను తీర్చి ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఈదుల వెంకటరాముడు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుస్తులు పంపిణీ

**-పూరి గుడిసె నిర్మాణానికి వృద్ధ మహిళలకు నగదు పంపిణీ..**

**వెల్దుర్తి,మార్చి24,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో నిరుపేదలకు,వృద్ధులకు,అనాధలకు సోమవారం గ్రంథాలయాధికారిణి కవితబాయి తన సోదరీమణులైన అరుణాబాయి,రాధాబాయిలతో కలిసి హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా స్థానిక గ్రంథాలయంలో తమ తండ్రి సోమన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తమ తండ్రి జ్ఞాపకార్థం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని నారాయణరెడ్డినగర్‌లో నివాసముంటున్న నిరుపేదలు 15 కుటుంబాల మహిళలకు కొత్త దుస్తులు పంపిణీ చేశారు.పూరిగుడిసె నిర్మాణానికై వృద్ధ మహిళలకు తమ వంతుగా కొంత నగదును అందించారు.అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచనపోటీలు ఏర్పాటుచేసి బహుమతులను అందించారు.భువనగాయత్రీ ఆలయ అర్చకులు బాలక్రిష్ణస్వామికి అమ్మవారి దూపదీప నైవేధ్యాలకు కొంత నగదును అందజేశారు.భాగవతోత్తముడు వెంగళ్‌రెడ్డి,వైద్యంరామానాయుడుకు పూలమాల వేసి శాలువతో సత్కరించారు.అనంతరం చిన్నటేకూరు గ్రామసమీపంలోని పాండురంగస్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేసి ఎల్లప్పస్వామికి గోశాలలో ఆవుల ఖర్చుకై రూ.2వేల నగదును వారు అందించారు.ఈ సందర్భంగా ఆ ముగ్గురు మాతృమూర్తులు మాట్లాడుతూ తమ తల్లితండ్రులైన సోమన్న,సీతమ్మలు ఎంతో కష్టపడి తమను చదివించి నేడు ఈ స్థాయికి చేరుకునేలా చేశారన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,గ్రంథాలయాధికారిణి కవితబాయితో సోదరీమణులు అరుణాబాయి, రాధాబాయి, భాగవతోత్తముడు వెంగళ్‌రెడ్డి,వైద్యంరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు నుండి ఏఐటియూసిలో చేరిన అంగన్వాడీ కార్యకర్తలు

**పత్తికొండ,మార్చి 24,ప్రభాతవార్త:**

అంగన్వాడీ కార్కర్తల సమస్యలపైన అవిశ్రాంతిగా నిరంతరంగా పోరాటం చేస్తున్న ఏఐటియూసి పట్ల ఆకర్షితులమై సిఐటియును వీడి ఏఐటిఉసిలో చేరుతున్నట్లుగా ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనిన్ నాయకులు తెలిపారు. సోమవారం పత్తికొండ ప్రాజెక్టు పరిధిలోని తుగ్గలి, పత్తికొండ సెక్టార్‌లోని 60 మంది అంగన్వాడీ కార్యకర్తలు సిపిఐ నాయకుల సమక్షంలో ఏఐటియూసిలో చేరారు. స్థానిక చదువుల రామయ్య భవ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామచంద్రయ్య, అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంగన్వాడీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ బడ్జెట్ యందు ఐసిడియస్‌కు ఎక్కువ నిధులు కేటాయింపులపైన అశాస్త్రీయమైన అసంబద్ధమైన లేనిపోని యాప్‌లపైన అధికారులు, రాజకీయనాయకుల వేధింపుల పైన అంగన్వాడీ వర్కర్ల సస్యల పరిష్కారమే ఏఐటియూసి లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యయక్రమంలో ఏఐటియూసి నాయకులు, సి.పి.ఐ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ పిఎఫ్ చెల్లించాలి

**: అప్కాస్ రద్దు చేస్తే.. ఆందోళనలు ఉధృతం చేస్తాం..**

**ఆత్మకూరు,మార్చి24,ప్రభాతవార్త:** అప్కాస్ రద్దు చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పెద్ద నాగరాజు, తిమయ్య, గొడుగు రాజు, సువర్ణమ్మలు అన్నారు. సోమవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ అప్కాసు లో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని, రద్దు చేయాలని చూస్తే లక్షలాది మంది కార్మికులు వారి యొక్క ఉదో ్యగ భద్రత కోల్పోతారని, దళారీ వ్యవస్థ వచ్చి కార్మికులను దోపిడి చేస్తుందన్నారు. అప్కాస్‌ను యదావిదిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు 17 రోజుల పాటు చేసిన సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ బకాయిలు వెంటనే వారి అకౌంట్‌లో జమ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు బట్టలు, సబ్బులు, పని సామాగ్రి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జయన్న, వినోద్, సురేష్, రాజేంద్ర, నాగన్న, మరియమ్మ, మేరమ్మ, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ బి పడాయ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

**పాములపాడు (రూరల్), మార్చి 24, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు తుమ్మలూరు గ్రామం జడ్పీహెచ్ హైస్కూల్ నందు మూడు రోజులు పోషన్ బి పడాయ్‌పై శిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో 0 నుండి 6 సంవత స్సరాల పిల్లల్లో జరిగే వివిధ రకాల అభివృద్ధి దశలు మరియు పోషణ ఆట పాటలతో విద్యను అందించడం నవచేతన ఆదర్శ శీలా కార్యక్రమాల ద్వారా అందించాల్సిన సేవలు మరియు లక్ష్యాల గురించి అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్లు వెంకటేశ్వరమ్మ, లలిత ప్రభావతిలు శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణ కార్యక్రమాని న్న సిడిపిఓ కోటేశ్వరమ్మ పరిశీలించారు. ఈశిక్షణ కార్యక్రమాలు మూడు రోజులు కొనసాగుతాయి.

# గ్రామీణ ప్రాంతం అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి అవుతుంది

**కర్నూలు విద్య, మార్చి 24, ప్రభాతవార్తః**

గ్రామీణ ప్రాంతం అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి అవుతుందని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల అధ్యక్షులు డా.వి వి సుబ్రమణ్యకుమార్ పేర్కొన్నారు. సోమవారం క్లస్టర్ యూనివర్శిటి పరిధిలో సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు క్లస్టర్‌యూనివర్శిటి పరిధిలోని ఎకనామిక్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఎంపరింగ్ రూరల్ కమ్యూనిటిస్ ఎంప్లాయిమెంట్ అపర్చునిటీస్ అండ్ ట్రాన్స్ఫర్మటిస్ స్ట్రాటెజిస్ అనే అంశం మీద రెండురోజుల జాతీయ సదస్సుప్రారంభించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.వివి సుబ్రమణ్యకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. సదస్సు సంచాలకులు డా.ఎల్లా కృష్ణ సదస్సు యొక్క ఉద్దేశాలను, లక్ష్యాలను తెలియజేశారు. ముఖ్యఅతిథి క్లస్టర్‌యూనివర్శిటి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత అభివృద్ధి ్ధలోనే దేశ అభివృద్ధి అధారపడి ఉందన్నారు. యూనివర్శిటి రిజిస్ట్రార్ ఆచార్య పి విజయ్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ రూరల్ ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం చేపట్టిన స్కీంలను ఎంతో వివరంగా తెలిపారు. ఆచార్య శ్రీనివాసమూర్తి సదస్సుకు సంబంధించిన కీలక ఉపన్యాసం చేస్తు గ్రామీణ ప్రాంత అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రభుత్వ చర్యలను, అమలులో ఉన్న చర్యలను గురించి వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ యూనివరి ్శటి పరిధిలో ఉన్న కళాశాలలోని అధ్యాపకులు వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన పత్ర సమర్పకులు పాల్గొన్నారు. సమావేశానంతరం అతిథులకు శాలువా, మెమెంటోలతో సన్మానం చేశారు.

# టిబి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

**పాములపాడు (రూరల్), మార్చి 24, ప్రభాతవార్తః** రాష్ట్రాన్ని టిబి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మండల వైద్యాధికారిణి గులాబ్‌షా అన్నారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత స్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు వైద్య సిబ్బందితో టిబిని నిర్మూలిద్దామని గులాబ్‌షా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కెజిబివి పాఠశాల నందు విద్యార్థులకు క్షయవా ్యధిపై అవగాహన కల్పించారు. మార్చి 24 1882 రాబర్ట్ కాక్ అనే శాస్త్రవేత్త టిబికి కారణమైన బ్యాక్టీరియాను కొనుగొన్న దినమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్షయవ్యాధి దినోత స్సవంగా ఈరోజు గుర్తించడమైందని తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లిఖార్జున, సిహెచ్ఓ అన్నమ్మ, సూపర్‌వైజర్ మద్దయ్య, పాఠశాల ఎస్ఓ రాజ్యలక్ష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఈ గౌరవ డాక్టరేట్ నా బాధ్యతను మరింత పెంచింది

**కర్నూలు హాస్పిటల్, మార్చి 24,**

**ప్రభాతవార్తః**





ఈ గౌరవ డాక్టరేట్ నా బాధ్యతను మరింత పెంచిందని తద్వారా భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా సేవ చేయాలని సంకల్పిస్తున్నట్లు డాక్టర్ చంద్రకళ బాయ్ పేర్కొన్నారు. నా సమాజసేవా కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ గ్లోబల్ పీస్ యూనివర్శిటి జర్మనీ వారు పుదుచ్చేరి (పాండిచ్చేరి)లో జరిగిన సెమినార్ సందర్భంగా "గౌరవ డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్"ను నాకు ప్రధానం చేసి సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ చంద్రకళాబాయ్ మాట్లాడుతూ ఈపురస్కారం నాకు లభించడం నా సమాజసేవ ప్రయాణంలో ఒక గొప్పవరం మరియు ప్రేరణ, గత 25 సంవత స్సరాలుగా నేను నిర్విరామంగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈగౌరవాన్ని అందచేయడం చాల సంతోషకరంగా ఉందన్నారు. ఈగౌరవం అందుకోవడానికి నాపై విశ్వాసం ఉంచి ప్రోత్సహించిన కర్నూలు ప్రజలకు ప్రజాప్రతినిధులకు నాయకులకు ముఖ్యంగా నా సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన పాత్రికేయ సోదర, సోదరీమణులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ వారి సహకారంతో హాల్‌టికెట్ వచ్చింది

**- పదో తరగతి పరీక్షకు హాజరయ్యాను - విద్యార్థి గవిగట్టు శ్రీను**

**కౌతాళం, మార్చి24, ప్రభాతవార్త;** ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ నేషనల్ చైర్మన్ కంబగిరి స్వామి, ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ జర్నలిస్ట్ సెల్ అండ్ పబ్లిక్ రిలేషన్ కర్నూలు జిల్లా చైర్మన్ కౌతాళం మంజునాథ్ సహకారంతో తనకు పదో తరగతి హాల్ టికెట్ వచ్చిందని విద్యార్థి గవిగట్టు శ్రీను తెలిపారు. ఈ మేరకు సోమవారం కౌతాళంలో జరిగిన పదో తరగతి మ్యాథ్స్ పరీక్షకు హాజరై పరీక్ష రాసినట్లు విద్యార్థి శ్రీను తెలిపాడు. గతేడాది పదో తరగతి చదువుతున్న సమయంలో మ్యాథ్స్ ఒక సబ్జెక్టు మిగిలిపోయిందన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో ఫీజు చెల్లించడం జరిగిందని, కానీ కొన్ని అనివార్య కారణణల వల్ల నాకు హాల్టిఇకెట్ జారీ కాలేదన్నారు. ఈ విషయాన్ని నేను ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ జర్నలిస్ట్ సెల్ అండ్ పబ్లిక్ రిలేషన్ కర్నూలు జిల్లా చైర్మన్ కౌతాళం మంజునాథ్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారు పాఠశాల హెచ్‌ఎం ఇమ్మానియేల్‌తో మాట్లాడి నాకు హాల్ టికెట్ ఇప్పించారని, వారి సహకారం మరువలేనిదని చెప్పారు. తాను పరీక్ష బాగా రాశానని విద్యార్థి తెలిపాడు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు విద్యార్థి తెలిపాడు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**కొలిమిగుండ్ల, మార్చి24, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో చాకలి వెంకటరమణమ్మకు గ్రామ టీడీపీ నాయకుడు గొంగటి ఉసేన్‌రెడ్డి చేతుల మీదుగా రూ.30,028ల చెక్కును చాకలి రమణమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా చాకలి రమణమ్మ మాట్లాడుతూ చెక్కును మంజూరుచేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు మరియు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి మరియు గ్రామ టీడీపీ యువనాయకుడు గొంగటి ఉసేన్‌రెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# కోడుమూరులో చలివేంద్రంను ప్రారంభించిన సర్పంచ్

**కోడుమూరు,మార్చి 24,ప్రభాతవార్త ః** స్థానిక పాత బస్టాండు దగ్గర సోమవారం కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న చలువ పందిరితో పాటు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము గత 2021 నుంచి ఇక్కడ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి రోజు నిత్యం జనం రద్దీగా ఉండే కూడలైన ఈ ప్రాంతంలో బస్సుల కోసం వేచి ఉండే వారి కోసం ఇక్కడే వేచి ఉంటారని, కొంత ఉపసమనం కల్గించేందుకు చలువ పందిరి ఏర్పాటు చేశామన్నారు. అంతే గాక ప్రయాణీకులకు దాహార్తిని తీర్చేందుకు పాతబస్టాండుతో పాటు కొత్తబస్టాండు,వెంకటగిరి బస్ స్టాప్‌ల దగ్గర కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు మాట్లాడుతూ వేసవి కాలంలో జనం రద్దీగా ఉండే ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే గాక చలువ పందిరి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్,శానిటర్ అధికారి వెంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్ సురేష్,మాజీ ఎంపీటీసీ లింగన్న,పరమేష్,పంచాయతీ సిబ్బంది శేఖర్,అంజాద్,శ్రీను,మాధవస్వామి,ఎర్రమల,మహేశ్వరరెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించండి

**ఉయ్యాలవాడ, మార్చి 24, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాని న్న డా.వెంకటసుబ్బయ్య నిర్వహించడం జరిగింది. ఈసందర భ్బంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి మొదటగా నోటి తుంపర్లు, అధికంగా గల్లదగ్గు వచ్చిన వెంటనే దగ్గరలో ఉన్న సిహెచ్‌సిలో టిబి యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాని ద్వారా పరీక్ష చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధిసోకిన వారు భయపడకుండా వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలోని డాక్టర్లను సంప్రదిస్తే వారికి సరైన వైద్యం అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సంవత స్సరం మార్చి 24న క్షయవా ్యధి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ప్రతిఒక్కరు క్షయవ్యాధిని నిర్మూలించడానికి కృషిచేస్తామని వాటి గురించి ప్రజలకు తెలియజేస్తామని ఆసుపత్రిలోని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దస్తగిరి, పిఎంఓఓ రమేష్, సిహెచ్ఎన్ లక్ష్మిదేవి, సూపర్‌వైజర్ రామచంద్రుడు, స్టాప్‌నర్సు శైలజా, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ప్రజలు పాల్గొన్నారు.

# తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 24, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ఫీల్డ్ ఉద్యోగులు తమ ప్రధాన సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అన్ని జిల్లాల్లో తమ విధులు బహిస్కరించి ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియపరచాలని ఇది ప్రభుత్వ వ్యతిరేక కార్య క్రమం కాదు కాబట్టి ప్రభుత్వానికి తమ సమస య్యలు నేరుగా తెలియపరచాలని చేస్తున్న కార్యక్రమం తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలిపారు. గత 17 సంవత స్సరాలుగా కా ్యడర్ అమలు జరగకపోవడం వల్ల ఎంటిఎస్ లేక ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగిగా గుర్తింపు లేక రాష్ట్ర ఫీల్డ్ ఉద్యోగులు, ఆరోగ్యమిత్రలు, టీమ్ లీడర్లు, జిల్లా మేనేజర్లు ఆఫీస్ అసోసియేట్‌లు, సీసీడిఈఓలు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధి నిర్వహణలోచనిపోయిన కుటుంబాలకు సాధారణ వ్యక్తికి వస్తున్నటువంటి ఎక్స్‌గ్రేషియాతో సరిపెట్టెస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ లేదు, రిటైర్మంట్ బెనిఫిట్స్ లేవు, ప్రభుత్వ సైట్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు ఉండడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేవు. ఈసీసీ కెమెరాల కింద కూర్చొని పనిచేయడానికి వ్యక్తిగతంగా మహిళా ఉద్యోగులు చాల ఇబ్బందులు పడుతున్నారు. మా ప్రధాన సమస్యలు ప్రభుత్వ పెద్దలకు అధికారులకు యూనియన్ తరుపున చాల సార్లు వినతిపత్రాలు ఇచ్చి న్యాయం చేయమని మొరపెట్టుకున్నా న్యాయం జరగలేదన్నారు. ఏపీ ఆరోగ్య మిత్ర, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ తరుపున ప్రధాన సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 17, మరియు 24న శాంతియుత పద్దతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.

# మార్చి 16నుంచి పాలసేకరణ ధరపెంపు

**-డెయిరీ చైర్మన్ ఎస్‌వి.జగన్‌మోహన్‌రెడ్డి**

**నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయసహకార సమితి తీసుకున్న నిర్ణయం ప్రకారం మార్చి 16 నుంచి పాడిరైతులకు పాలసేకరణ ధర పెంచినట్లు కర్నూలు జిల్లా మిల్క్ యూనియన్ చైర్మన్ ఎస్‌వి.జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తెలిపారు. పాడిరైతులకు పశుపోషణకు సంబంధించి అన్నిధరలు పెరిగినందున ఈ విషయాన్ని గుర్తించి రైతులకు పాలసేకరణ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. గేదె, ఆవు పాల ఉత్పత్తిదారులకు ఈ పెరిగిన ధరలు వర్తిస్తాయన్నారు. పాలసేకరణ దరను కేజి వెన్నశాతం ఆధారంగా గేదె పాలకు కిలో రూ.740 నుంచి రూ.760కి గాను ఆవు పాల ధరను ఒక రూపాయి చొప్పున పెంచామన్నారు. పెరిగిన పాలసేకరణ ధరలు కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడపజిల్లాల్లో పాలు పోస్తున న్న రైతులందరికీ వర్తిస్తాయని జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

# 30 నుండి నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి బ్రహ్మోత్సవాలు

**- ఉత్స వాలకు సర్వం సిద్ధం - ఆలయ కార్యనిర్వహణాధికారిణి కామేశ్వరమ్మ**

**బనగానపల్లె, మార్చి24, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంలో ఈనెల 30వ తేది నుంచి ఏప్రిల్ 5వ తేది వరకు విశ్వవసు నామ సంవత్సర ఉగాది నుంచి రాయబార జ్యోతి మహోత్స వాలు జయప్రదంగా నిర్వహించుటకు సన్నాహాలు పూర్తయ్యాయని ఆలయ కార్యనిర్వహణాధికారిణి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈవో కామేశ్వరమ్మ మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయంగా కలిసి పనిచేసి నందవరం శ్రీ చౌడేశ్వరిమాత జ్యోతి మహోత్స వాలను జయప్రదం చేస్తామన్నారు.

# సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోండి

: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి : ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని మార్చి 24 ప్రభాతవార్త :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలం లోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. :1. ఆదోని మండలం నెట్టకల్ గ్రామానికి చెందిన హరి సింగ్ సంబంధించి పొలం నందు విద్యుత్ కనెక్షన్ కొరకు విద్యుత్ శాఖకు ప్రభుత్వ చాలనను డి. డి ద్వార చెల్లించడం జరిగినది. ప్రస్తుతం నా యొక్క పొలానికి విద్యుత్ మంజూరు చేయలేదు దయతో విచారణ చేసి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. 2. ఆదోని మండలంలో త్రాగు నీరు, ఆర్ అండ్ బి రోడ్లు, సి.సి రోడ్లు, డ్రైనేజ్ క్లీనింగ్, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, వీధి దీపాలు, వృద్ధాప్య, వితంతు పింఛన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆదోని మండల కార్యదర్శి లింగన్న అర్జీ సమర్పించుకున్నారు. 3. ఆదోని మండలం దొడ్డనగిరి గ్రామానికి చెందిన మునిస్వామి సంబంధించి సర్వేనెంబర్ 124 సి నందు నివాసం ఉంటున్నాను. ప్రస్తుతం సదరు భూమికి ఇంటి పట్టా మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 4. కౌతాలం మండలం హాల్వి గ్రామానికి చెందిన శ్రీ పాదారావు సంబంధించి 250 బి నందు 4.10 ఎకరాల భూమి ఉండగా సదరు భూమి ఆన్లైన్ నందు వేరే వారి పేరు నమోదైనది. దయతో విచారణ చేసి ఆన్లైన్ నందు నా యొక్క పేరును నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాస రాజు, వేణు సూర్య, డిఎల్పిఓ నూర్జహాన్, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ పద్మజ, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఉప తహశీల్దారు గుండాల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్బి పంచాయతీరాజ్రోడ్లపనులు వందశాతం పూర్తి

–జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

**నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి**




ఆర్అండ్బి పంచాయతీరాజ్శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్లనిర్మాణ పనులు వందశాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో పలు అంశాపై చర్చించారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీకలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్అండ్బి రోడ్లకు ఉన్న పాట్హోల్స్ను జిల్లాలో వందశాతం పూర్తిచేయడం, అదే విధంగా పంచాయతీరోడ్లకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సిసిరోడ్లను 96శాతం పూర్తి చేసి జిల్లాను ప్రథమస్థానంలో నిలిపారని, ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75లక్షల పనిదినాల లక్ష్యంలో ఇప్పటివరకు 73లక్షల పనిదినాలు కల్పించామన్నారు. పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతనదారులకు పనులు కల్పించడంలో క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. పంటనీటికుంటలు, పర్కులేషన్ ట్యాంక్స్, ఫిష్ట్యాంక్స్, తదితర వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల31వ తేదీ సాయంత్రంలోగా మస్టర్ మొత్తాని వందశాతం అప్లోడ్ చేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టరు ఆదేశించారు.

# ఐ ఎస్ కె వో పరీక్షల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**కర్నూలు విద్య, మార్చి 24, ప్రభాతవార్త:** కౌన్సిలింగ్ ఫర్ న్యూట్రింగ్ అకాడమిక్ పొటెన్సియల్ ఇన్ స్టూడెంట్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ సొసైటి ఫర్ నాలెడ్జ్ ఫర్ అర్గనైజేషన్ (ఐఎస్కేవో) పరీక్షల్లో స్థానిక మాధవనగర్లోని నారాయణ పాఠశాల విద్యార్థులు అల్ ఇండియా స్థాయిలో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ బాషా అదేశాల మేరకు సోమవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడారు. ఐఎస్కేవో పరీక్షల్లో సబ్జెక్టులపై ప్రశ్నలు ప్రపంచ చరిత్ర, సాంస్కృతి ఇతర అంశాల గురించి జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ప్రస్తావించారు. అందులో పాల్గొన్న విద్యార్థులు అర్హత సాధించి తర్వాత లెవెల్కు స్థానం పొందగా అల్ ఇండియా స్థాయిలో చాకలి అరవింద్ థర్డ్ ర్యాంకు, దూదేకుల సాధియా 15వ ర్యాంకు, కుశ్వంత్ 18వ ర్యాంకు, అభియ్రాం 23వ ర్యాంకులు కైవసం చేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేస్తారన్నారు కార్యక్రమంలో ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ పాల్గొన్నారు.

# టిబిని సమూలంగా నిర్మూలిద్దాం

– జిల్లా జాయింట్ కలెక్టరు బి నవ్య




**కర్నూలు హాస్పిటల్, మార్చి 24, ప్రభాతవార్త:** మహమ్మారి టిబిని సమూలంగా నిర్మూలిద్దామని జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని జాయింట్ కలెక్టర్ బి నవ్య క్షయ వ్యాధి నిర్మూలనకై పాటుపడాలని కోరుతూ ర్యాలీని ప్రారంభించారు. ఈర్యాలీ కలెక్టరేట్ గాంధీ విగ్రహం నుండి కర్నూలు మెడికల్ కళాశాల మీదుగా ఆసుపత్రి ప్రాంగణంలోని పాత లెక్చరర్ గ్యాలరీ వరు ర్యాలీ కొనసిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీలా వెంకట శేషాద్రి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జి భాస్కర్, జిల్లా పంచాయితీ అధికారి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు, డా.పృథ్వి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డా.పి శాంతికళ, జిల్లా కుష్టు, అండ్ క్షయవ్యాధి అధికారి డా.ఎల్ భాస్కర్, డా.పి మోక్షేశ్వర్లు, డా.పి శ్రీనివాసరెడ్డి, డా.ఎ ఎస్ శ్రీకాంత్ హెచ్ఓడి, హెచ్ఓడి డా.వెంకటరమణ, డా.జి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్షయవ్యాధి వారోత్సవాల సందర్భంగా నిర్వహించినటువంటి క్విజ్ మరియు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న పీజీ మరియు ఎం బి బి ఎస్ (యూజి) కోర్సుల్లో కర్నూలు వైద్యకళాశాలలో విద్యను అభ్యసించినటువంటి విద్యార్థులకు వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్నటువంటి అన్నిరకాల స్థాయిలలో ఉన్న సిబ్బంది అందరికి ఉత్తమ బహుమతులను ప్రధానం చేశారు.

# వేసవిలో కార్మికులు ముందుజాగ్రత్తలు పాటించాలి

– కర్నూలు జోన్ కార్మికశాఖ కమీషనర్ ఎం. బాబునాయక్

**నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి**



మండుటెండలను దృష్టిలో ఉంచుకుని కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జోన్ కార్మికశాఖ సంయుక్త కమీషనర్ ఎం.బాబునాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కార్మికుల రక్షణకు యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తుల నివారణ సంస్థ సూచనలకు అనుగుణంగా రాష్ట్రకార్మికశాఖ కమీషనర్ శేషగిరిబాబు ఆదేశాలు జారీచేశారన్నారు. కర్మాగారాలు, దుకాణాలు, సంస్థల్లో పనిచేసేవారు, భవ, ఇతర కార్మికులు వలస కూలీలు తీసుకోవలసిన జాగ్రత్తలను ఇదివరకే తెలియజేశామన్నారు. కార్మికుల పనిగంటల్లో మార్పు చేయాలన్నారు. పని ప్రాంతంలో చల్లనినీరు, నీడ, వసతి కల్పించాలని కోరారు. వైద్యసిబ్బందితో సమన్వయం చేసుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవిఫ్లూయిడ్స్, అత్యవసర మందులను సమకూర్చుకోవాలని చెప్పారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు బహిరంగ కార్మికుల పనివేళలు మార్పుచేయాలని యాజమాన్యాలను కోరారు. డీహైడ్రేషన్ నివారణ మార్గాలపై కార్మికులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

# రేషన్షాపులకు కోర్టు ఇచ్చిన స్టేను ఇంప్లిమెంట్ చేయాలి

– కాటసాని రాంభూపాల్రెడ్డి

: వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి



**కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ను కలిసి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు మండలం మార్కాపురం, తడకనపల్లె గ్రామాల్లో చౌక (రేషన్) దుకాణం (పౌరసరఫరాల సంస్థ)కు సంబంధించిన కోర్టు ఇచ్చిన స్టేను ఇంప్లిమెంట్ చేయాలని కోరుతూ గ్రామ నాయకులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతి ఉత్సవాల విజయవంతానికి అధికారులు సమిష్టి కృషి చేయాలి

- టీడీపీ పాలనలోనే శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి
- టూరిజం హబ్గా ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలు
- ఉత్సవ కమిటీ సమీక్షా సమావేశంలో ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ



**బనగానపల్లె, మార్చి24, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కాశివిశాలాక్షి ప్రతిరూపమైన శక్తి స్వరూపిణి శ్రీ చౌడేశ్వరిమాత ఉగాది జ్యోతి ఉత్సవాలు విజయవంతమయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఈ నెల 30వ తేది నుంచి ఏప్రిల్ 5వ తేది వరకు వరుసగా ఏడు రోజులపాటు ఉగాది జ్యోతి ఉత్సవాలకు సంబంధించి మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు మంత్రి బీసీ జనార్దన్రెడ్డి దేవస్థానానికి చేరుకోగానే జిల్లా దేవాదాయశాఖ అధికారి మోహన్, ఆలయ ఈవో మరియు ఉపకమిషనర్ కామేశ్వరమ్మ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూర్ణకుంభంతో ఎదురెగి వెళ్లి మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్రెడ్డి గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్, ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు ఉపకమిషనర్ కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి మాట్లాడారు. అధికారులు ప్రతిఒక్కరు తమ ఇంట్లో జరిగే శుభకార్యక్రమంగా భావించి పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, వైద్యం, విద్యుత్ వంటి విషయాల్లో ఆయా శాఖల అధికారులు, భక్తులకు భద్రత విషయంలో పోలీస్ శాఖ అంత సమన్వయంతో పనిచేయాలన్నారు.

**టీడీపీ పాలనలోనే దేవస్థానం అభివృద్ధి :** ఆలయ అభివృద్ధి గురించి మంత్రి బీసీ జనార్దన్రెడ్డి ప్రస్తావిస్తూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి చైర్మన్ పి.వి.కుమార్రెడ్డి దాతల నుంచి కోట్లాది రూపాయలు సేకరించి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మళ్లీ ఆలయర అభివృద్ధికి తాను ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. తాను సొంతంగా ప్రభుత్వ ప్రమేయం లేకుండా రూ.12లక్షలు వెచ్చించి భక్తుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. మాజీ చైర్మన్ పి.వి.కుమార్రెడ్డి ఆలయ ఈవో కామేశ్వరమ్మల పర్యవేక్షణలో దాతల సహకారంతో ఆలయ ప్రహరిగోడ నిర్మాణం, ఆలయం తరపున కళ్యాణం మండపం వంటి నిర్మాణాలకు ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

**కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆలయాలకు పూర్వ వైభవం :** గత ప్రభుత్వం ఎండోమెంట్ శాఖను గాలికి వదిలేయడంతో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని తిరిగి తమ పాలనలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలయాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచరడంతో మళ్లీ అన్ని దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేవాలయాల ప్రాముఖ్యత గురించి ఆ దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నరన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, మహానంది, యాగంటి, అహోబిలం, మంత్రాలయం, బెలుం గుహల వంటి ఆలయాలు సందర్శక ప్రాంతాలను ఒక టూరిజం హబ్గా గుర్తించి భక్తులు, సందర్శకులు ఈ ప్రాంతాలను రెండు రోజుల్లో పర్యటించే విధంగా చర్యలు తీసుకునే ప్రణాళికలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్, ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ప్రత్యేక అధికారి హరిచంద్రారెడ్డి, ఎంపిడివో బి.వి.రమణ, తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, విద్యుత్ డీఈ మద్దిలేటి, విద్యుత్ ఏఈలు శ్రీనివాసులు, గర్జప్ప, ఈవోఆర్డీ సతీష్ కుమార్రెడ్డి, బనగానపల్లె సీఐ మంజునాథరెడ్డి, నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య, పలుకూరు పీహెచ్సీ వైద్యురాలు మౌనిక, టీడీపీ నాయకులు, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి

– రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదం....



**ఆదోనిలీగల్, మార్చి24, ప్రభాతవార్త;** ఆదోని రైల్వేస్టేషన్ పరిధిలోని కోసిగి రైల్వేగేటు దగ్గరలో కి.మీ. నం.523/33-31 అప్లైన్ ట్రాక్ వద్ద తలారి ఈరన్న(60) అనే వ్యక్తి రైల్వే ట్రాక్ దాటుతుండగా గూడ్సు రైలు ఢీకొనడంతో మృతి చెందాడని ఆర్పీ ఎస్ఐ గోపాల్ సోమవారం తెలిపారు. మృతుడిది కోసిగి మండలం జుమ్మలదిన్నె గ్రామమని చెప్పారు. రైల్వే ట్రాక్ దాటుతుండగా గూడ్సు రైలు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ తెలిపారు.

# క్రికెట్ బెట్టింగ్ జోలికెళితే కఠిన చర్యలు

– క్రికెట్ మ్యాచ్లను వినోదం కోసం మాత్రమే చూడాలి



**నంద్యాల హాస్పటల్, మార్చి 24, ప్రభాతవార్త:** క్రికెట్ బెట్టింగుల జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని క్రికెట్ మ్యాచ్లను కేవలం వినోదం కోసం చూడాలే కాని కుటుంబాలలో విషాదం నింపేలా ఉండకూడదని అని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతు అమాయక ప్రజలను యువకులను లక్ష్యంగా చేసుకొని ఎక్కువగా డబ్బు సంపాధించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఐపిఎల్ క్రికెట్ 2025 జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందన్నారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడినా, నిర్వహించినా ప్రోత్సాహించన ఉపేక్షంచే ప్రసక్తే లేదని ఎస్పీ హెచ్చరించారు. ఏపి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ బెట్టింగుల బెట్టింగుల ఊబిలోకి వెళ్ళకుండా నచ్చచెప్పి వారిని కాపాడాలని తెలిపారు. నంద్యా జిల్లాలో ఎక్కడైన క్రికెట్ బెట్టింగులు జరుగు తున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 100/112కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# గొర్విమానుపల్లెలో విద్యుత్ షాక్తో బాలుడు మృతి



**కొలిమిగుండ్ల, మార్చి24, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని గొర్విమానుపల్లె గ్రామంలో ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆవుల బ్రహ్మయ్య యాదవ్ కుమారుడు ఆవుల వీరాట్ యాదవ్(13) విద్యుత్ షాక్తో మృతి చెందాడు. వివరాల మేరకు వీరాట్ యాదవ్ ఇంటి వద్ద నీళ్ల పట్టి కరెంట్ బోర్డు ఉన్న ప్లగ్ తీస్తుండగా ప్రమాదవశాత్తూ వైర్ తెగి ఆవుల వీరాట్ యాదవ్కు తగలడంతో విద్యుత్ షాక్తో మృతి చెందాడు. ఈ మేరకు బాలుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

# ఏయ్ తమాషాగా ఉందా..? కార్యదర్శిపై ఎమ్మెల్యే ఆగ్రహం..!

: అందరి సహకారంతో తర్తూరు జాతరను విజయవంతం చేయాలి



**జూపాడుబంగ్లా, మార్చి 24 , ప్రభాతవార్త** జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు శ్రీ లక్ష్మి రంగనాధజస్వామి జాతర నిర్వాహణపై సోమవారం అన్ని శాఖల అధికారులతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిజగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. సమావేశం ప్రారభం అయినప్పటికి కార్యదర్శి ఖాజా ఉశేన్ అజెండా వ్రాయకుండా ఉండడంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని ఏయ్ తమాషాగా ఉందా ? అజెండా లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని, నేను వచ్చినా కూడ అజెండా వ్రాస్తూనే ఉంటావని కార్యదర్శిపై ఎమ్మెల్యే రెచ్చిపోయారు. ఎమ్మెల్యే సమన్వయ కమిటీ సమావేశానికి హజరైతే కొన్ని శాఖల మండల స్థాయి హజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశానికి రాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఆలయ అధికారులు ముందుగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయల సీమలోనే ప్రసిద్ది చెందిన శ్రీ తర్తూరు రంగనాధజస్వామి జాతరను అందరి సహకారం అంగరంగ వైభవంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ రహదారి 340సి వాహనాలు క్రాస్ చేసేటపుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ఆ డేజర్ పాయింట్ వద్ద పోలీసు, రెవెన్యూ శాఖలు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. జాతీయ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే బిటి రోడ్డు వెడల్పు చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా వీపనగండ్ల గ్రామం నుండి తర్తూరు జాతరకు వచ్చే దారిలో కల్వర్టు నిర్మాణం వచ్చే యేడాదిలోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. తిరుణాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా 12 గంటలు త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయాలిని ట్రాన్స్కో ఎడి శ్రీనివాసులుకు సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యమ్రంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడిఓ గోపికృష్ణ, రూరల్ సిఐ సుబ్రమణ్యం, ఎక్సైజ్ సిఐ రామాంజనేయ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి, పిఆర్డిఈ దనిబాబు, ఏఈలు బషీర్, నాగేంద్ర బాబు, ఆర్టిసి అధికారులు వైడిఆర్ స్వామి, కంట్రోలర్ శ్రీనివాసులు, కరెంట్ ఎడి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాదజరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ మండడి నారాయణరెడ్డి, ఎంపిపి సువర్ణమ్మ, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, దొరబాబు రెడ్డి,పగిడ్యాల మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండే సూర్యుడి ప్రకోపానికి మాడిపోతున్న.. మామిడి తోటలు..!

- రైతులు,వ్యాపారుల నోట్లో మట్టి కొడుతున్న ఎన్హెచ్ 340బీ పనులు
- సాగునీటి పైపుల తొలగింపుతో లక్షల్లో పంట దిగుబడిని నష్టపోతున్నామంటున్న రైతులు





**బేతంచెర్ల, మార్చి24, ప్రభాతవార్త:** మండే సూర్యుడి ప్రకోపానికి మామిడి, ఇతర తోటలు మాడిపోతుంటే మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్లుగా ఎన్హెచ్ 340బీ పనులు నిర్వహిస్తున్న గుత్తేదారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో పంట పై దుమ్ము, ధూళి చేరి రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా మారింది. దీనితోపాటు రోడ్డు వేయడంలో భాగంగా యథేచ్ఛగా వ్యవసాయ బోర్లను పూడ్చివేస్తూ సాగునీటి పైపులను తొలగించి తిరిగి మరమ్మతులు చేయకపోవడంతో వేసిన పంటలు ఎండిపోయి లక్షల్లో పంట దిగుబడి నష్టపోతున్నామని వాపోతున్న రైతుల ఆవేదన ఈ కథనం. ఓర్వకల్లు మండలం చెన్నంశెట్టిపల్లె వద్ద నుండి డోన్ వరకు 56.2కిలోమీటర్ల ఎన్హెచ్ 340బీ పనులు చేపట్టే గుత్తేదారులు నిబంధనల మేరకు రోడ్డు పనులు చేపట్టకపోవడంతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న మామిడి, అరటి, జామ, చీనీ, సపోటా తోటలతోపాటు కూరగాయల తోటలు మాడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. మామిడి తోటలను కొనుగోలు చేసిన వ్యాపారులు సైతం ఓ పక్క వేసవి ప్రారంభంలోనే 40 నుండి 45 డిగ్రీల ఎండలు ఉండడంతో చెట్ల నుండి మామిడి పిందెలు రాలిపడుతూ చెట్లు మాడిపోతున్నాయని దీనికి తోడు ఎన్హెచ్ 340బీ పనుల్లో ఉపయోగిస్తున్న యంత్రాలు వాహనాల ద్వారా రేగే దుమ్ము చెట్ల పై పేరుకుపోయి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని వాపోతున్నారు. మరికొంత మంది రైతులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న తమ పండ్ల తోటలు, కూరగాయల తోటల పై రోడ్డు వేయడంలో భాగంగా వస్తున్న దుమ్ముతో పూర్తి దిగుబడిని నష్టపోతున్నామని వీటికి పరిహారం అందించే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. మరికొంత మంది రైతుల వ్యవసాయ బోర్లను రోడ్డు పేరుతో పూడ్చివేసి ఎలాంటి పరిహారం చెల్లించలేదని కేవలం తమ పొలాలు రోడ్డుకు పోయిన విస్తీర్ణానికి మాత్రమే తూతూ మంత్రంగా పరిహారం చెల్లించారని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినే నాథుడేలేరని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వేయడంలో భాగంగా రోడ్డుకు ఒక వైపు నుండి ఒకవైపుకు వెళ్లే సాగునీటి పైపులను తొలగించి పనులు అయిపోయిన వెంటనే మరమ్మతులు చేస్తామని చెప్పి ఇంతవరకు వాటిని గుత్తేదారులు పట్టించుకోకపోవడంతో చేతికి వచ్చిన పంటలు ఎండిపోయాయని దీంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రోడ్డు వేసేటప్పుడు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయడం లేదా అటువైపుగా వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుమ్ము, ధూళి రేగకుండా నీటితో సద్దుమణిగేలా చర్యలు చేపట్టాల్సిన గుత్తేదారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల్లో తిరిగే వాహనాల వేగం నియంత్రణ లేకపోవడంతోనే ఈ నెల 22న మద్దిలేటిస్వామికి వచ్చే ఒక భక్తుడి ద్విచక్ర వాహనాన్ని రంగాపురంలో ఢీకొనడంతో అక్కడిక్కడే భక్తుడు మృతి చెందాడు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నష్టపోతున్న రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. గోరుమానుకొండకు చెందిన రంగం కృష్ణయ్య అనే రైతు మాట్లాడుతూ తనకు బేతంచెర్ల–గోరుమానుకొండ మధ్య గల కనుమ ఆంజనేయస్వామి వద్ద రోడ్డుకు ఒక వైపున మామిడి తోట, మరో వైపు అరటి తోట ఉన్నాయన్నారు. అరటి తోటలో ఉన్న బోరును రోడ్డు వేయడంలో భాగంగా పూడ్చివేశారని అలాగే మూడు నెలల క్రితం మామిడి తోట నుండి రోడ్డు కింది భాగంలో అరటి తోటకు నీటి సరఫరా చేసే పైపులను తొలగించి ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడంతో ఐదెకరాల్లో గెలతో ఉన్నా అరటితోట పూర్తిగా ఎండిపోయిందన్నారు. దీంతో తనకు లక్షల్లో నష్టం వాటిల్లిందని వాపోయారు. మరమ్మతులు చేయమని గుత్తేదారులు అడిగితే బిల్లులు తీసుకునిరండి పైపులు వేస్తామంటూ మాటలు చెప్పడం తప్ప చేసిందిలేదన్నారు. అలాగే రోడ్ల పనులతో మామిడి తోటలు ఇతర తోటల పై దుమ్ము, ధూళి చుట్టుకొని దిగుబడి పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దిలేటిస్వామి అనే కౌలు రైతు మాట్లాడుతూ తాను గోరుమానుకొండ రైతు వద్ద బోరు ఉన్న పొలాన్ని కౌలుకు తీసుకుని సాగుచేస్తుండగా ఎన్హెచ్ 340బీ గుత్తేదారులు రోడ్డును పొలం మధ్యలో వేయడంతో బోరు, పొలం వేరైపోయాయని బోరు నుండి పొలానికి సప్లయ్ అయ్యే పైపులు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని పునరుద్దరించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తమకు గోడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్హెచ్ 340బీ ఇరువైపుల ఉన్న రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నా ఎవరు పట్టించుకోకపోవడం శోచనీయం.